# పీఠికాపురి క్షేత్ర మాహాత్మ్యము

## పాదగయా క్షేత్రము

సంకలనం :

**బ్రహ్మశ్రీ ద్విభాష్యం సుబ్రహ్మణ్యశర్మ**

ఆస్థాన వేదపండితులు

ప్రచురణ :

**కార్యనిర్వహణాధికారి**

**శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి దేవస్థానం**

**పాదగయా క్షేత్రము, పిఠాపురం - 533 450. తూ॥గో॥జిల్లా**

**ఫోన్: 08869 -252477**

ప్రతులు: 5000

ప్రచురణ: 2007

ముద్రణ :

స్వామి ఆఫ్‌సెట్ ప్రింటర్స్

మేకావారివీధి, పిఠాపురం - 533 450

ప్రతులకు:

కార్యనిర్వహణాధికారి

శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి దేవస్థానం

పాదగయా క్షేత్రము, పిఠాపురం - 533 450. తూ॥గో॥జిల్లా

ఫోన్: 08869 -252477


శ్రీ నందీశ్వరస్వామివారు
ఏకశిలా సాలగ్రామమూర్తి



# పాదగయా క్షేత్ర మాహాత్మ్యము

త్రిగయా క్షేత్రములలో పాదగయా క్షేత్రముగా విఖ్యాతమైనది. ఈ క్షేత్రము అతి ప్రాచీనమైన దివ్య శైవ క్షేత్రము. గయాసుర సంహార నిమిత్తము లింగరూపుడైన శివుడు కోడిరూపము దాల్చి – గయాసురుని కోరికమేరకు శ్రీ కుక్కుట లింగమూర్తిగా ఆవిర్భవించిన స్వయం భూలింగమూర్తి. ఈ క్షేత్ర సంసేవనము పితృముక్తికరము, సర్వ పాపహరము. సర్వాభీష్ట సిద్ధి ప్రదము. సర్వదుఃఖహరము.

# గయాసుర వృత్తాంతము

పూర్వము కృతయుగమున గయాసురుడనే దానవేంద్రుడు కలడు. అతడు పరమ భాగవతోత్తముడు. అతడు విష్ణుమూర్తిని గూర్చి అనేక దివ్య సంవత్సరములు తపస్సు చేసెను. అతని తపమునకు మెచ్చిన విష్ణుమూర్తి గయాసురునికి ప్రత్యక్షమయ్యెను. అంత విష్ణుమూర్తి వత్సా! గయాసురా! నీతపమునకు చాలా సంతసించితిని. వరము కోరు కొమ్మనెను. అప్పుడు గయాసురుడు దేవా! ఈ పృథివీ మండలము మీద ఉన్న అన్ని పుణ్య తీర్థములకన్నా నా దేహము పవిత్రము అగునట్లు అనుగ్రహించుము అని వరమును కోరెను. విష్ణుమూర్తి అట్లే అని అంతర్ధానము చెందెను.

పరమపవిత్ర దేహియైన గయాసురుని సందర్శించిన పాపులు బ్రహ్మహత్యా, సురాపాన, స్వర్ణస్తేయ, గురుతల్ప – తత్సంసర్గులైన పంచ మహాపాతకులు మరియు గయాసురుని శరీరముపై వచ్చుగాలి సోకిన మాత్రముననే క్రిమి కీటకాది జన్మలెత్తిన పాపాత్ములు కూడా తరించెడి వారు.

ధర్మాత్ముడైన గయాసురుడు లెఖ్ఖకు మిక్కుటముగా అనేక అశ్వమేధాది పుణ్య క్రతువులు చేసినాడు. శతక్రతువులు ఆచరించినవార్కి ఇంద్రపదవి వస్తుంది అని పెద్దలు చెబుతారు. అదే విధముగా గయాసురునికి ఇంద్రపదవి లభించెను. పదవీచ్యుతుడైన దేవేంద్రుడు మరల ఇంద్ర పదవి పొందుటకు భూమిపైకి వచ్చి బ్రహ్మ విష్ణు మహేశ్వరులను గూర్చి పదివేల సంవత్సరములు అకుంఠిత దీక్షతో మహో జ్వలమైన తపస్సు చేసెను.

దేవేంద్రుని తపస్సుకు మెచ్చి త్రిమూర్తులు అతనికి ప్రత్యక్షము కాగా అందుకు సంతసించిన ఇంద్రుడు త్రిమూర్తులను అనేక విధముల స్తుతించెను. అంత త్రిమూర్తులు వత్సా! దేవేంద్రా! నీ తపస్సుకు మెచ్చినాము ఏమి కావాలో కోరుకోమనిరి. అప్పుడు ఇంద్రుడు రాక్షసుడైన గయాసురుని పరిపాలనలో దేవతలు అనేక కష్టములు పడుచున్నారు. గయాసురుడు ధర్మాత్ముడైనప్పటికీ దుష్టులైన అతని అనుచరులు, భూలోకములోని జనులను సంహరించుట, యజ్ఞ యాగాదిక్రతువులను భగ్నము చేయుట, పతివ్రతలను చెరచుట – తపోధనులైన మహాత్ములను హింసించుట మొదలగు అకృత్యములు చేయుచున్నారు. అట్లు చేయుట వలన తపోదాన యజ్ఞాదులు లేక దేవతలు బలహీనులౌతారని వారి ఉద్దేశ్యము.

కానీ యజ్ఞయాగాదులు జరుగకపోవుటచే వర్షములు కురవక

పంటలు పండక మానవులు చాలా కష్టములు పడుచున్నారు. భూమి ఎడారిగా మారినది. కావున త్రిమూర్తులారా! మీరు ఏదో ఒక ఉపాయము పన్ని గయాసురుని వధించి నాకు త్రిలోకాధిపత్యము మరియు దేవతలకు ఎవరి అధికారములు వార్కి ఇప్పించ కోరుచున్నాను. అట్లు చేసినచో మరల యజ్ఞయాగాది క్రతువులు జరిగి వర్షములు కురిసి సకల ప్రాణికోటి సుఖ సంతోషములతో ఉందురు అని కోరెను. త్రిమూర్తులు అట్లే అని వరము ఇచ్చిరి.

ఇంద్రునకు ఇచ్చిన వరదానము నెరవేర్చుటకు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు బ్రాహ్మణ వేషములు ధరించి గయాసురుని వద్దకు వెళ్ళినారు. అతిథులుగా వచ్చిన ముగ్గురిని గయాసురుడు ఆదరణతో ఆహ్వానించి అతిథి సత్కారములు చేసి అర్ఘ్యపాద్యాదులచే పూజించి, ఊరకేరారు మహాత్ములు" అంటారు పెద్దలు, మీరువచ్చిన కార్యము ఏమిటో తెలుపమని గయాసురుడు బ్రాహ్మణ రూపులైన త్రిమూర్తులను కోరెను.

కార్యసాధనకై త్రిమూర్తులు సామధానభేద దండములనే నాలుగు ఉపాయములలో గయాసురుడు దానమనే ఉపాయము చేత వశ్యుడౌతాడని, అదే ఉపాయము చేత గయాసురుని సంహరించవచ్చునని తలచి, వారు ఈ క్రింది విధముగా పల్కినారు.

"ఓ ధర్మాత్మా! మాకు స్వంత కోరికలు ఏమీ లేవు. నీవు ధర్మాత్ముడవు. త్రిలోకాధిపతివి. నీ పరిపాలనలో భూలోకమున సకల జీవరాశి దుర్భిక్షమువలన పాడి పంటలులేక అనేక బాధలు పడుచున్నారు. వారి బాధలు తొలగిపోయి విశ్వశాంతి జరుగుటకు మేము ఒక యజ్ఞము చేయ తలపెట్టినాము. ఆయజ్ఞము ఏడురోజులు చేయాలి. దానివలన వర్షములు కురిసి పంటలుపండి సకలజీవరాశులకు సుఖశాంతులు కలుగును అని త్రిమూర్తులు చెప్పిరి.

అంత గయాసురుడు మహాత్ములారా! మీరు నాయందు దయతో ఆయజ్ఞమును శీఘ్రముగాచేయండి. మీరుచేసే యజ్ఞమునకు ఏమి కావాలన్నా ఇస్తాను. ఉపయోగపడుతుంది అంటే నాదేహాన్నయినా లోక కల్యాణము కొరకు త్యాగము చేస్తాను అని, యజ్ఞమునకు గోవులు కావాలా? దక్షిణలు కావాలా? యజ్ఞసంభారములు సమకూర్చాలా? యజ్ఞ వేదికా స్థలముగా ఏ పుణ్యక్షేత్రము కావాలి? అని గయాసురుడు పలికెను.

అప్పుడు త్రిమూర్తులు ఈ విధముగా చెప్పిరి "గయాసురా! మేము యజ్ఞము కోసము అన్నిసంభారములు, దక్షిణలు, గోవులు మొదలగునవి అన్నియూ సమకూర్చుకున్నాము. నీవు కేవలము యజ్ఞ వేదికాస్థలము మాత్రము ఇచ్చిన చాలు. ఆ యజ్ఞభారము సాధారణ భూమి భరించలేదు. భూమండలముపైగల పుణ్య క్షేత్రములు కూడా ఈ యజ్ఞమునకు పనికిరావు. ఏలననగా, పాపాత్ములైనజనులు వారి పాపములు పోగొట్టుకొనుటకు పుణ్యక్షేత్రములలో స్నాన, దాన, తపో, యజ్ఞాదులుచేసి వారిపాపములను ఆయా క్షేత్రములలో విడిచిపెట్టి పోతారు. అట్టి పాపములతో కూడిన స్థలములు ఈయజ్ఞమునకు పనికిరావు.

కేవలము పాపరహితమైన నీ దేహము మాత్రమే యజ్ఞ వేదికగా పనికి వస్తుంది. నీవు పూర్వము విష్ణుమూర్తి అనుగ్రహముచే భూమండలమున ఉన్న అన్ని పుణ్యక్షేత్రముల కంటే నీ దేహము పవిత్రమైనదిగా వరము పొందియున్నావు. నీవు అంగీకరిస్తే నీ దేహముపై యజ్ఞము చేస్తాము అని కోరినారు.

అందుకుసంతసించిన గయాసురుడు, పాంచభౌతికమైన ఈ దేహము ఒక పవిత్రమైన యజ్ఞమునకు ఉపయోగిస్తుంది అంటే అంతకంటే కావలసినది ఏమున్నది. మీరు నా దేహముపై యజ్ఞము చేయుటకు

ఏమీ అభ్యంతరము లేదు. నేను అంగీకరిస్తున్నాను అని గయాసురుడు అన్నాడు.

అంతట త్రిమూర్తులు మేము చేయు యజ్ఞము పూర్తగునంత వరకు నీ దేహమును కదలించరాదు. అట్లు చేసినచో నిన్ను సంహరిస్తాము అని త్రిమూర్తులు చెప్పగా గయాసురుడు అందుకు అంగీకరించెను.

ఏడు రోజులు జరిపించు ఆ యజ్ఞమును ఒకానొక బ్రాహ్మీ ముహూర్తమున ప్రారంభముచేయుటకు సిద్ధము చేసినారు. (బ్రాహ్మీ ముహూర్తము అనగా కోడికూతజాము అని లోకవ్యవహారము) పవిత్రమైన ఈ యజ్ఞమునకు సమస్త దేవగణములు ఋషి గణములు, గరుడ గంధర్వ యక్ష కిన్నెర కింపురుషాదులు పాల్గొన్నారు.

గయాసురుడు మహిమా శక్తి చేత తనదేహమును బీహారు రాష్ట్రమునగల గయా క్షేత్రమున శిరస్సు ఉండునట్లు, నాభి స్థానము ఒరిస్సా రాష్ట్రములోగల జాజిపూర్‌నందు ఉండునట్లు, పాదములు ఆంధ్ర రాష్ట్రములో తూర్పుగోదావరిజిల్లాలో గల పరమపవిత్రమైన పిఠాపురములో ఉండునట్లు శరీరము విస్తారముగాచేసి త్రిమూర్తులను యజ్ఞమును ఆరంభించమని ప్రార్థించెను.

విష్ణుమూర్తి తలభాగమునందు, బ్రహ్మ నాభిప్రాంతమునందు, పరమేశ్వరుడు కాళ్ళ భాగమునందు ఉండి యజ్ఞమును ప్రారంభము చేసినారు. గయాసురుడు యోగవిద్యచే తనదేహమును నిశ్చలముగా ఉండునట్లు చేసి ప్రతిరోజూ కోడికూతను మాత్రమేవినుచూ యజ్ఞము ఎన్నిరోజులు అయినదో లెక్కించుచున్నాడు. ఈ విధంగా ఆరురోజులు ఏ ఆటంకములు లేకుండా గడిచిపోయినవి. ఏడోరోజు కూడా అలాగే జరిగితే గయాసురుడు ఇచ్చినమాట నేరవేరుతుంది అని భావించెను.

ఇంద్రుడు తనకు ఇచ్చిన వరమును గూర్చి త్రిమూర్తులకు తెలిపి,

గయాసురుని ఏదో విధంగా సంహరించాలని ప్రాధేయపడ్డాడు. అప్పుడు విష్ణుమూర్తి తెలుపగా శంకరుడు కోడిరూపమును ధరించి తెల్లవారు ఝాము కాకుండా లింగోద్భవకాలమునందు (మహాశివ రాత్రిరోజు అర్ధరాత్రి) కొక్కురోకో యని కుక్కుట ధ్వని చేసెను. ఈ మాయ తెలియని గయాసురుడు ఏడు రోజులు పూర్తి అయినవని సంతోషముతో తన దేహమును కదలించెను. యజ్ఞము పూర్తి కాకుండానే నీవు దేహమును కదిలించినావు. కావున నిన్ను మేము సంహరిస్తాము అని త్రిమూర్తులు పలికినారు

గయాసురుడు అప్పుడు సంకట పరిస్థితిలో పడి అంతర్ముఖుడై దివ్య దృష్టిచే సర్వము గ్రహించి ఇంద్రుని మాయోపాయము తెలుసుకొని తనను సంహరించుట కొరకే త్రిమూర్తులు బ్రాహ్మణ వేషమున వచ్చి తన దేహమును యజ్ఞవేదికగా అడిగినారనియూ, శంకరుడు కోడి రూపములో తనను మోసగించినాడనియు గ్రహించెను.

వెంటనే గయాసురుడు ఈ విధముగా పలికినాడు. పుట్టిన ప్రతిజీవీ ఎప్పుడో ఒకప్పుడు చనిపోక తప్పదు. త్రిమూర్తులయిన మీ చేతిలో మరణించడం ముక్తికరము. కావున మీ ఇచ్ఛ ప్రకారము చేయండి అనెను. అప్పుడు త్రిమూర్తులు గయాసురునితో ఈ ప్రకారము పలికిరి. మరణ దండన విధించువార్కి ఆఖరి కోర్కె నెరవేర్చుట కనీస ధర్మము. కావున నీవు ఒక కోరిక కోరుకోమనిరి.

నేను చనిపోవుచున్నప్పుడు నాకుకోరికలు ఏమి ఉంటాయి? అయినా మీరు కోరుకోమన్నారు కాబట్టి నేను చనిపోయిన తరువాత నా శరీరములోని ముఖ్యమైన మూడు భాగములు నాపేరున త్రిగయా క్షేత్రములు అగునట్లునూ, ఆ క్షేత్రములలో మీరు (త్రిమూర్తులు) ముగ్గురూ మూడు క్షేత్రములలో వసించునట్లునూ, ఆ మూడు క్షేత్రములూ శక్తి

పీఠములుగా విరాజిల్లునట్లునూ, ముఖ్యముగా మానవులు చనిపోయిన తమ పితరులను ఉద్దేశించి చేయు కర్మకాండ, పిండ ప్రదాన తర్పణాదులు ఈ క్షేత్రములలో చేయువార్కి వారి పితరులకు పునరావృత్తి రహితమైన (మరల పుట్టుకలేని) బ్రహ్మ పదము కలుగునట్లునూ, ఎక్కడైనా గయ నామోచ్చారణ పూర్వకముగా చేయు పితృకర్మల వలన మాత్రమే గయా శ్రాద్ధ ఫలితము తద్వారా పితృముక్తి కలుగునట్లు వరమును కోరెను.

త్రిమూర్తులు అట్లే అని వరముల నిచ్చి గయాసురుని వధించి అతనికి ముక్తిని ప్రసాదించిరి. వారిచ్చిన వరదానము వలన త్రిగయా క్షేత్రములు ఏర్పడినవి. అవి శిరోగయ, నాభిగయ, పాదగయ.

(1) **శిరోగయ** - గయ - బీహారు రాష్ట్రము. గయాసురుని శిరస్సుగల ప్రదేశము ఈ క్షేత్రము ఫల్గునీ నదీ తీరమున కలదు. ఇచ్చటనే విష్ణుపాదములు ఆలయము కలదు. ఈ క్షేత్రములో మంగళగౌరీదేవీ అనే శక్తి పీఠము కలదు.

(2) **నాభిగయ** - జాజిపూర్ - ఒరిస్సా రాష్ట్రములో కటక్‌కి దగ్గర ఈ క్షేత్రము కలదు. యజ్ఞవేదికాస్వరూపమున బ్రహ్మదేవుడు ఉన్నాడు. గిరిజాదేవి అను శక్తి పీఠము ప్రధాన ఆలయముగా కలదు. (హౌరా - చెన్నై మెయిన్ లైన్‌లో జాజిపూర్ కింరజా రోడ్ స్టేషన్ దగ్గర జాజిపూర్‌కలదు).

(3) **పాదగయ** - పిఠాపురము - ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరిజిల్లాలో పిఠాపురంవద్ద ఈ క్షేత్రము కలదు. ఈ క్షేత్రము విఖ్యాతమైనది. ఇక్కడ ఈశ్వరుడు ప్రధాన దైవము. పురుహూతికా అమ్మవారి శక్తిపీఠముఇచ్చటనే కలదు. నమస్కార రీతులలోపాద నమస్కారము శ్రేష్ఠమైనట్లు త్రిగయా క్షేత్రములలో పాదగయా క్షేత్రము శ్రేష్ఠమైనది. గోదావరి పుష్కర కాలములో విశేషముగా ఒరిస్సా రాష్ట్రము

నుండి ఓఢ్రులు కనీసము ఇంటికి ఒకరైనా వచ్చి రాజమండ్రి గోదావరిలో స్నానము మాత్రమే చేసి పిఠాపురంలోగల ఈ పాదగయా క్షేత్రములో పిండ ప్రదానము చేయుట తరతరములగా వచ్చుచున్న ఆచారముగా ఉన్నది.

పాదగయా క్షేత్ర సంశేవనము పితృ ముక్తి కరము. సర్వపాప హరము. పితృముక్తికరమైన క్షేత్రములు కేవలము ఐదు మాత్రమే ఈ భూమండలంపై ఉన్నవి. (1) శిరోగయ, బీహారు (2) నాభి గయ, ఒరిస్సా (3) పాదగయ, పిఠాపురము, ఆంధ్రదేశము, (4) మాతృగయ సిద్ధిపూర్, గుజరాత్ (5) బదరీలోగల బ్రహ్మకపాల క్షేత్రము ఉత్తరాంచల్.

**శ్లో॥ యేష్టవ్యా బహవఃపుత్రాః యద్యేకోపి గయాం వ్రజేత్।**
**గౌరీంవా వరయేత్కన్యాం నీలం వా వృషముత్సృజేత్॥**

వాయుపురాణములోగల గయ మాహాత్మ్యములో వ్యాసమహర్షి ఈ విధముగా వ్రాసినారు. మన పితృదేవతలు అందరూ మా వంశములో ఎవరైనా గయా శ్రాద్ధము చేస్తారా! ఎవరైనా గిత్తదూడకు ఆవుపెయ్యకు పెళ్లి చేస్తారా? ఎవరైనా రజస్వల కాని కన్యకు వివాహము చేస్తారా! అని ఎదురు చూస్తుంటారట. ఎందుకనగా గయ శ్రాద్ధము చేయుటవలననే పితరులు అందరూ తరిస్తారు. (ఎద్దుకు) అచ్చువేసి (ఆవుతో) పెళ్ళి చేస్తే గోసంతతి వృద్ధి అవుతుంది. దానివలన పితృదేవతలు తరిస్తారు. రజస్వలకాని కన్యకు వివాహము చేస్తే పితరులు అందరూ తరిస్తారు. పితృదేవతలు తరించుటకు ముఖ్యమైన మూడు మార్గములు ఇవే. ఈ పాదగయా క్షేత్రములో పితృకార్యక్రములు చేయుట చాలా ప్రాముఖ్యము. ఇచ్చుట గయాపాదము విష్ణు పాదములు ఆలయమున్నది. ఇది చాలా ప్రాముఖ్యత కలిగినది.

**ముఖ్యముగా ఇక్కడ అన్నదానము చేయుట వలన మన పితృదేవతలు తప్పక ముక్తిని పొందుతారు. శాశ్వత నిత్యాన్నదానము స్కీము కలదు.**

# పిఠాపురము స్వయంభూ శివ క్షేత్రము

సర్వలోక శుభంకరుడైన శంకరుడు లోకకళ్యాణార్ధము గయాసురుని సంహరించు నిమిత్తము కోడి రూపమునుధరించి గయాసురుని కోరిక మేరకు లింగరూపుడై స్వయంభువమూర్తియై శ్రీ కుక్కుట లింగేశ్వర స్వామిగా ఈ క్షేత్రమందు విరాజిల్లుచూ భక్తకోటిని అనునిత్యము అనుగ్రహించుచున్న దివ్య స్ఫాటిక లింగమూర్తి. శ్రీస్వామివారు భక్తుల పాలిట కల్పతరువుగా ప్రసిద్ధి చెందినారు.

# శ్రీస్వామివారి దేవేరి
# శ్రీ రాజరాజేశ్వరీదేవి

ఈ క్షేత్రములో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు భక్తుల పాలిట కల్పవల్లి. కోరిన కోర్కెలు తీర్చు చల్లని తల్లి. బ్రహ్మాండపురాణములోని లలితా రహస్య సహస్రనామములో వర్ణించినట్లు – **కుమార గణనాధాంబా** అను నామమునకు సరిపడునట్లు ఒకపక్క చతుర్భుజమూర్తిగా మయూర వాహనుడైన కుమారస్వామి, మరియొక ప్రక్క చతుర్భుజుడైన గణపతి మూర్తి శ్రీ అమ్మవార్కి ఇరుపార్శ్వములలో ఉండుట విశేషము. మరియు **రాజరాజశ్వర్యైనమః** అను నామము కూడా లలితా సహస్రమందు కలదు. ఈ అమ్మవార్ని శ్రీ ఆదిశంకరాచార్యస్వామి ప్రతిష్ఠించినట్లు పెద్దలు చెప్పుదురు.

**కాచిల్లతాతతరుః కశ్చిత్పీఠియాం సదద్భుతమ్!**
**అపర్ణా సాసతుస్థాణుః దదాతే కాంక్షితం ఫలమ్။**

పీఠికాపురంలో అద్భుతమైన ఒకానొక లత (తీగ) కలదు.

ఒకానొక చెట్టు (తరువు) ఉన్నాయని ఆ తీగ ఆకులు లేనిదని, ఆ చెట్టు మోడు అయినప్పటికీ కోరిన ఫలములనిచ్చుననీ కవీశ్వరులైన దేవులపల్లి సోదరులలో ఒకరైన శ్రీ వేంకట శాస్త్రిగారు వర్ణించినారు.

ఈ క్షేత్రమును కృతయుగమున విష్ణు బ్రహ్మేంద్రాదులు, త్రేతాయుగమున శ్రీరాముడు, ద్వాపరయుగమున వ్యాస, కుంతీ, పాండవాదులు మరియు ఈ కలికాలమున ఎందరో మహాత్ములు సేవించినారు.

**శ్రీస్వామివార్లకు అమ్మవార్లకు శాశ్వత పూజా స్కీము కలదు.**

# వ్యాసమహర్షి పీఠికాపుర సందర్శనం

## వ్యాసమహర్షి పీఠాపురక్షేత్రమునకు వచ్చినట్లు స్కాందపురాణము నందు కలదు.

పూర్వకాలములో వ్యాసమహర్షి శిష్యసమేతముగా కాశీ క్షేత్రములో ఉండెడివారు. అన్నపూర్ణా విశ్వనాధులు వారిని ఒకసారి పరీక్షించదలచినారు. వారికి కొద్ది రోజులు అన్నము దొరకలేదు. వ్యాసమహర్షి, వారి శిష్యులు ఆకలి బాధను తాళలేక చాలా బాధపడినారు. అంతట వ్యాసమహర్షి కోపించి కాశీక్షేత్రమును శపించుటకు పూనుకొనెను.

అన్నపూర్ణా సదనమైన ఈ కాశీక్షేత్రములో నాకు నా పరివారమునకు అన్నముదొరకకపోవుటయా? అట్టి ఈ కాశీ క్షేత్రమును భూమండలముపై లేకుండా చేస్తాను అని శపించుటకు జలము చేతిలోకి తీసుకొనగా అప్పుడు అన్నపూర్ణాదేవి ఒక పెద్ద ముత్తయిదువుగా వచ్చి వ్యాసుని వారించి, వారికి సంతృప్తిగా భోజనము పెట్టి తరువాత అన్నపూర్ణా

విశ్వేశ్వరులు నిజరూపములను దాల్చి వ్యాసునితో ఈ విధముగా పల్కిరి.

**"నచనే క్రోధముత్సృష్టం బుద్ధిర్భవతి పార్థివాః!"** అని పెద్దలు చెపుతారు. తపోధనులైన మీవంటి వార్కి కోపము రాకూడదు. అహంకారులయిన మీవంటి వారు ఈ క్షేత్రములో ఉండటానికి అర్హులు కారు. మీకు క్షేత్ర బహిష్కారము విధించుచున్నాము అని పలికినారు. వ్యాస మహర్షి వెంటనే తన తప్పును గ్రహించి మన్నించమని కోరగా, వారు నీవు శిష్యసమేతముగా భారతదేశములోగల అన్ని పుణ్యక్షేత్రములను దర్శించినచో నీ పాపము పరిహారము కాగలదు, అపుడైనా నీవు ఈ క్షేత్రమునకు అవతల (గంగకు అవతల) మాత్రమే నివసించవలెను. నీవున్నచోటు నీ పేరున 'వ్యాసకాశీ'గా ప్రసిద్ధి చెందగలదు అని అన్నపూర్ణా విశ్వేశ్వరులు పలికినారు. వ్యాసమహర్షి వారికి నమస్కరించి వారి వద్ద సెలవు తీసుకొని తీర్థయాత్రలకు బయలుదేరినాడు.

తీర్థయాత్రలు చేస్తూ వాటి ప్రాముఖ్యతనుగూర్చి వివరించే విధముగా స్కాందమహాపురాణము ఏభైమూడు ఖండములుగా వ్రాసినారు. కాశీఖండము, కేదారఖండము, గౌరీఖండము, రేవాఖండము మొదలగునవి కలవు. వాటిలో భీమఖండము అనునది చాలా ప్రాముఖ్యమైనది. ఆంధ్రదేశములోగల అరసవిల్లి నుండి అమరావతి వరకు గల పుణ్యక్షేత్రములను గూర్చి స్కాందపురాణాంతర్గతమైన భీమ ఖండము నందు వర్ణించియున్నారు. దానిలో మూడవఅధ్యాయము ప్రత్యేకముగా పిఠాపురమును గూర్చి ముప్పదిఆరు శ్లోకములతో వర్ణించినారు.

**"అథవింధ్యాచలోపాన్తే త్రిలింగోత్కలదే శయోః।**
**సంధౌసమీపే శ్రీ భీమండలస్య పురోత్తమమ్॥**
**నవఖణ్డాన్వితా ఖండల క్షోణీ మండలమండనమ్।**
**నానాసమృద్ధి సమ్పన్నం విఖ్యాతం క్షేత్రముత్తమమ్॥**

**కేదార కుమ్భకోణాది పుణ్యక్షేత్ర సమం మహత్।**
**పిఠాపురం మునివరో నిజశిష్యైస్సహావిశత్॥"**

అని ఈ క్షేత్రము త్రిలింగ (తెలుగు) ఉత్కళ (ఒరిస్సా) రాష్ట్రముల సరిహద్దులలో భీమండలమునకు పూర్వభాగములో నవఖండా ఖండలమైన భూమండలమునకు మకుటాయమానమై ఉత్తర దేశములో గల కేదారము, దక్షిణ దేశములోగల కుంభకోణము అను పుణ్యక్షేత్రము లతో పిఠాపురం సమానమైనది అని,ఈ క్షేత్రమును శిష్యసమేతముగా వ్యాసమహర్షి స్వయముగా దర్శించుకొన్నట్లు వ్రాసియున్నారు.

ఈ భీమఖండమునకు కవిసార్వభౌముడైన శ్రీనాథుడు తెలుగులో పద్యభాగముగా భీమేశ్వరపురాణము అను గ్రంథమును వ్రాసినారు. దానిలో ఈ క్షేత్రమును గూర్చి క్రింది విధముగా వర్ణించినారు.

**"కోణార్క క్షేత్రము వారణాశీ**
**కేదారతీర్థరాజంబు**
**కుంభీకోణ కుక్కుటేశ**
**స్థాణుస్థానంబు మోక్షధామంబు లెందున్॥"**

మరియు

శ్రీ కుక్కుటేశ్వర స్వామిని గూర్చి వ్యాసమహర్షి ఈ క్రింది విధముగా వర్ణించియున్నారు.

**"అథాభజతమౌనీశో దేవేశం భక్తవత్సలమ్॥**
**విశ్వాత్మకం మహాభాగం శాశ్వతం కుక్కుటేశ్వరమ్॥"**

దేవదేవుడైన శంకరుడు సర్వప్రపంచమును తనయందు కలవాడు. మహానుభావుడు అయిన స్వామిని నేనుస్వయంగా సేవించుచున్నాను.

# శ్రీ పురుహూతికాశక్తి పీఠ మాహాత్మ్యము

శ్లో॥ లంకాయాం శాంకరీదేవీ - కామాక్షీ కంచికాపురే।
ప్రద్యుమ్నే శృంఖలాదేవీ - చాముండా క్రౌంచపట్టణే॥
అలంపురే జోగులాంబా - శ్రీశైలే(భ్రమరాంబికా।
కొల్హాపురే మహాలక్ష్మీ - మాహూర్యే ఏకవీరికా॥
ఉజ్జయిన్యాం మహాకాళీ - పీఠాయాం పురుహూతికా।
ఓఢ్యాణే గిరిజాదేవీ - మాణిక్యే దక్ష వాటికా ॥
హరిక్షేత్రే కామరూపీ - ప్రయాగే మాధవేశ్వరీ ।
జ్వాలాయాం వైష్ణవీదేవీ - గయా మాంగళ్యగౌరికా॥
వారణాస్యాం విశాలాక్షీ- కాశ్మీరేతు సరస్వతీ।
అష్టాదశ పీఠేషు - యోగిభిర్దేవ నిర్మితమ్॥"

అష్టాదశ శక్తి పీఠములను గూర్చి వ్యాసమహర్షి పురాణములలో వర్ణించినారు, శ్రీలంకలో శాంకరీదేవి, క్రౌంచపట్టణమున చాముండాదేవి, అలంపురమునందు జోగులాంబాదేవీ, శ్రీశైలమందు భ్రమరాంబాదేవి, కోల్హాపురమందు మహాలక్ష్మీదేవి, మాహూర్ నందు ఏకవీరాదేవి. ఉజ్జయినియందు మహాకాళీదేవి, పీఠాపురమున పురుహూతికాదేవి, జాజిపూర్‌లో గిరిజాదేవి, ద్రాక్షారామములో మాణిక్యాంబాదేవి, హరిద్వార్ లో మానసాదేవి, ప్రయాగలో మాధవేశ్వరీదేవి, జ్వాలలో వైష్ణవీదేవి, గయలో మంగళగౌరీదేవి, వారణాశిలో విశాలాక్షీదేవి, కాశ్మీరులో సరస్వతీదేవి ఈ అష్టాదశ శక్తిపీఠములు(18)గా ప్రసిద్ధి చెందినవి.

శక్తిపీఠముల ఆవిర్భావ కథనము ఎట్టిదనగా, పూర్వకాలమున కృతయుగములో (చంద్రవంశవర్ధనుడైన) దక్ష ప్రజాపతి పరాశక్తిని గూర్చి అనేక దివ్య వర్షములు (సంవత్సరములు) తపము చేసెను. అతని

తపస్సుకు మెచ్చి పరాశక్తి ప్రత్యక్షమయ్యెను. సంతోషాంతరంగుడైన దక్షుడు ఆమెను అనేక విధములుగా స్తోత్రము చేసెను. వత్సా దక్షా! నీ తపస్సుకి మెచ్చినాను ఒక వరము కోరుకోమనెను. అంత శివభక్తుడైన దక్షుడు, నీ అంశతో శంకరునికి భార్యయగు ఒక కుమార్తె కలుగునట్లు వరము ఇమ్మని కోరెను.

అంబ అట్లే అని వరమిచ్చి అంతర్ధానము చెందెను. కాలక్రమమున దక్షునకు పరాశక్తి అంశతో ఒక కుమార్తె జన్మించెను. దక్షుడు ఆమెకు సతీదేవి అని నామకరణము చేసెను. సతీదేవి దినదిన ప్రవర్ధమాన అగుచుండెను. ఒకానొక శుభముహూర్తమున సతీదేవిని శంకరునకు ఇచ్చి వివాహము చేసెను. వారిరువురు ఎంతో అన్యోన్యముగా దాంపత్యజీవనము గడుపుచుండిరి. కాలక్రమమున దక్షునిలో అహంకారము ప్రవేశించినది.

ఒకానొక సమయమున ప్రయాగ క్షేత్రమున దీర్ఘకాల సత్రయాగము జరుగుచున్నది. అచటకు సమస్త దేవఋషిగణములు వచ్చినవి. ఆ యాగమునకు సర్వాధ్యక్షునిగా శంకరుడు సర్వోన్నత స్థానమున ఉండెను. ఒకరోజున సదస్సు జరుగుచుండగా దక్షుడు అచటకువచ్చెను. అహంకారియైన దక్షుడు శంకరుడు తనను ప్రత్యేకముగా గౌరవించాలనీ, శంకరుని ప్రక్కన ప్రత్యేక ఆసనము ఇవ్వాలని భావించాడు. పరమాత్ముని దృష్టిలో అందరూ సమానులే అందుచేత శంకరుడు దక్షునికి ప్రత్యేకముగా ఏ విధమైన మర్యాదలు చేయలేదు.

దక్షుడు క్రుద్ధ(కోపించి)డై ఈ శంకరునికి అహంకారము పెరిగినది. శివుని అహంకారము తొలగిపోయే విధముగా ప్రతీకారము జరిపెదనని పలికి దక్షుడు అచట నుండి వెడలిపోయెను.

గర్విష్ఠియైన దక్షుడు శంకరుని అవమాన పరుచుటకు శివునకు ప్రాముఖ్యతలేని విధముగా, నిరీశ్వర యాగము అనునది తలపెట్టెను. యజ్ఞయాగాది క్రతువులలో ఇచ్చు హవిర్భాగముల వలన దేవతలు బలోపేతులు అవుతారు. ఎప్పుడైతే యజ్ఞాదులలో హవిర్భాగములు అందవో అపుడు దేవతలు శక్తి హీనులౌతారు. తద్వారా వారు దేవగణములలో ప్రాముఖ్యతను కోల్పోతారు.

దక్షుడు తలపెట్టిన నిరీశ్వర యాగమునకు శంకరునకు తప్ప సమస్త దేవ, ఋషి, గరుడ, గంధర్వ, యక్ష, కిన్నర, కింపురుషాదులకు ఆహ్వానములు అందినవి. వారందరూ యజ్ఞమునకు బయలుదేరి వెళ్ళుచున్నారు. కైలాసమున సతీదేవి విహారములోనుండగా కొందరు దివ్యులు విమానారూఢులై వెళ్ళుచుండుట చూచి వారిని ఓ దివ్యులారా! మీరు ఎచటకు వెళ్ళుచున్నారు. అచట జరిగే మహోత్సవము ఏమి అని, సతీదేవి ప్రశ్నించినది. వారు అమ్మా! మేము నీ తండ్రి దక్ష ప్రజాపతి యాగము చేయుచున్నాడు. అక్కడకి వెళ్ళుచున్నాము అనిచెప్పి వారు వెళ్ళినారు.

సతీదేవి పుట్టింటి యందుగల మమకారముచే తనతండ్రి యందుగల ప్రేమాతిశయముచే తన తండ్రి ప్రియ పుత్రిక అయిన తనను ఎందుకు పిలువలేదు? ఒక వేళ మరచిపోయి ఉంటాడు అని భావించి శంకరుని వద్దకు వెళ్లి స్వామీ! నా తండ్రి యజ్ఞము చేయుచున్నాడట. మనము కూడా వెళదాము అని పరిపరి విధముల ప్రార్థించినది. శంకరుడు సర్వజ్ఞుడు కనుక పిలవని పేరంటమునకు పోకూడదని ఆమెకు చెప్పెను. అయిననూ సతీదేవి పట్టువిడువలేదు. కనీసం నన్నయినా పంపించండి. నా తండ్రికి చెప్పి మిమ్మల్ని కూడా ఆహ్వానించేటట్లు చేస్తాను అని వేడుకొన్నది.

విధి నిర్ణయమును తప్పించరాదని భావించిన శంకరుడు సతీదేవి దక్షుని ఇంటికి వెళ్ళుటకు అనుమతించి, నందీశ్వరాదులను ఆమెకు తోడుగా ఇచ్చి పంపెను. సతీదేవి దక్షుని ఇంటికి వచ్చినది. తన తల్లిగాని, సోదర సోదరీలు గాని, ఎవరూ ఆమెను పలుకరించలేదు. లోనికి రమ్మని పిలువలేదు. ఆమె మాట్లాడిననూ వారు బదులు చెప్పలేదు. సతీదేవితిన్నగా దక్షుని వద్దకు వెళ్ళి తండ్రీ! నీవు చేయుచున్న ఈ యజ్ఞమునకు శంకరుని ఎందుకు పిలువలేదు? శంకరుడులేని యజ్ఞము వినాశకరము. సర్వలోక శుభంకరుడైన శంకరునికి ఈ యజ్ఞమందు ప్రాముఖ్యత లేనిచో నీకు మంచిదికాదు అని సతీదేవి అనేక రీతుల దక్షునికి హితబోధ చేసినది.

దుర్బుద్ధియైన దక్షుడు ఆమె మాటలు పెడచెవిని పెట్టినాడు. ఆమెను నిందించుటయే కాక శంకరుని కూడా అనేక విధముల నిందించి నానా దుర్భాషలు ఆడినాడు. సతీదేవి విష్ణు బ్రహ్మాదులను ఇంద్రాదులనూ నిలదీసి అడిగినది. శంకరునికి హవిర్భాగములు లేని యాగము వినాశకరమని ఆయన లేకుండా మీరు ఎలా వచ్చారు. కనీసము ఇది నీకు క్షేమకరము కాదని మీరందరూ దక్షుని ఎందుకు వారించలేదని సతీదేవి దేవతలను అడిగినది.

అప్పుడు శివభక్తుడైన దధీచి మహర్షి దేవతలందరినీ హెచ్చరించాడు. మీరందరూ భంగపడతారు అవమానము తప్పదు అని. దక్షుని కూడా హెచ్చరించి నీకు వినాశము ఈ యజ్ఞమునకు విధ్వంసము కలుగుతుంది. ఇప్పుడైనా శివుని శరణు వేడమని చెప్పాడు. మూర్ఖుడైన దక్షుడు దధీచి మహర్షి మాటలనుకూడా లెఖ్ఖ చేయలేదు. వెంటనే దధీచి మహర్షి అక్కడ నుండి నిష్క్రమించినాడు.

అవమానముతో భంగపడిన సతీదేవి దక్ష యజ్ఞము విధ్వంసము అగునని శపించి అచ్చటనే ప్రాణములు విడిచినది. సమస్తదేవ, ఋషి

గణము, దక్ష పరివారము హాహాకారములు చేసినారు. నందీశ్వరాదులు హాహాకారములుచేయుచూ సతీ మరణవార్త శంకరునకు తెలియజేయగా, శంకరుడు క్రుద్ధుడై ప్రళయ తాండవము చేసి, తన జటాజూటము నుండి ఒక జటను తీసి క్రిందవేయగా అందునుండి వీరభద్రుడు, భద్రకాళి ఆవిర్భవించినారు.

శంకరుడు వీరభద్రుడు, భద్రకాళిని, సమస్త ప్రమథగణములతో సహా వెళ్ళి దక్ష యజ్ఞ విధ్వంసము చేయుమని ఆజ్ఞాపించినాడు. శివాజ్ఞ ప్రకారము వారు దేవతలను ఋషులను పారద్రోలి అడ్డు వచ్చినవార్ని సంహరించి దక్షుని శిరస్సును కూడా ఖండించినారు. దక్షుని శిరస్సు యజ్ఞకుండములో పడి మసియైనది.

పతివ్రతయైన దక్షుని భార్య ప్రార్ధన మేరకు శంకరుడు దక్షుని మొండెమునకు మేకతలను అతికించి దక్షునిచే యజ్ఞము పూర్తి చేయించి, మరణించిన సతీదేవి యందు తనకు గల ప్రేమ చేత ఆమె మృత కళేబరమును, భుజముపై ధరించి విరాగియై శంకరుడు సతీ విరహవేదనతో లోకసంచారము చేయుచుండెను.

అట్టి సమయమున తారకుడు అనే రాక్షసుడు బ్రహ్మను గూర్చితపస్సు చేసి శివ వీర్యసముద్భవుడు, అయోనిజుడు అగ్ని గర్భుడు ఆరుస్వరూపములుగా జన్మించి కన్యకలచేపాలిచ్చి పెంచబడి ఒక్క రూపముగా ఏర్పడినవాడు మాత్రమే తనను వధించేటట్లు లేనిచో మరణము లేకుండు వరము పొందెను. లోక కంటకుడైన తారకుని సంహరించాలి అంటే శంకరుడు మరల మేనకా హిమవంతులకు కుమార్తెగా జన్మించిన పార్వతిదేవిని వివాహము చేసుకుంటే కుమారస్వామి జన్మించి తారకాసుర సంహారము చేస్తాడు అని దేవతలు భావించి పరాశక్తిని ప్రార్ధించగా ఆమె ప్రత్యక్షమై ఓ దేవతలారా! తారకాసుర

సంహారము జరగాలంటే ముందుగా శంకరుడు వివాహోన్ముఖుడు కావాలి. అలాజరగాలి అంటే శ్రీమహావిష్ణువు సుదర్శన చక్రముచే సతీదేవి మృతదేహాన్ని ఖండించాలి. అప్పుడు శంకరుడు సతీ విరహబాధ నుండి విముక్తుడై పార్వతీపతియై లోక కళ్యాణాన్ని చేస్తాడు అని ఆమె అంతర్ధానము చెందినది.

పరాశక్తి ఆజ్ఞ మేరకు శ్రీమహావిష్ణువు సతీ మృతదేహాన్ని తన సుదర్శన చక్రముచేత ఖండించినాడు. సతీదేహభాగములు భూమిపై పడి 108 శక్తి పీఠములుగా విరాజిల్లుచున్నవి. అందు 101 విశేషము గానూ, 52 పీఠములు ముఖ్యమైనవిగాను, అందులో ముఖ్యాతి ముఖ్యమైన 18 భాగములు అష్టాదశశక్తి పీఠములుగా విరాజిల్లుచూ భక్తకోటిచే నిత్య కుంకుమార్చనలు, నిత్య నీరాజములు అందుకొనుచున్నవి.

అందులో ముఖ్యమైన ప్రధానమైన పీఠభాగము (పిరుదులు) పడినచోటే **పీఠాపురము**గానూ, పీఠభాగమునకు అధిష్ఠాన దేవత కావున ఇచ్చట అమ్మవారు **పీఠాంబిక**గానూ, పురుహూతు (ఇంద్రు)నిచే శ్రీ విద్యోపాసన గావించబడి, అతనిని అనుగ్రహించి, అతని కోరిక మేరకు శ్రీ **పురుహూతికాదేవి** అని నామముచే ప్రసిద్ధిగాంచినది.

**“తత్రపీఠామ్బికాం శక్తిం కైటభాన్తకవల్లభామ్।**
**వరదాంతత్పురాభ్యర్ణ శృంగాటక మహీస్థితామ్।**
**హిరణ్మయం పానపాత్రం సుపక్వం మాతులుంగకమ్**
**ఖేటకం లోహదండంచ ధారయున్తీ కరాంబుజైః**
**సర్వలోకైకజననీం లక్ష్మీంభక్త్యా ననామసః॥”**

అని స్కాంద మహాపురాణ భీమఖండమందు శ్రీ వ్యాస భగవానుడు శ్రీ అమ్మవార్ని గూర్చి వర్ణించగా కవి సార్వభౌములైన శ్రీనాధుడు క్రింది విధముగా వర్ణించినారు.

"హాటకపాన పాత్రయు నాగరబండినమాతులుగమున్।
ఖేటములోహ దండము నొగిన్ ధరియించి పురోపకంఠ।
శృంగాట భూమి భాగమున కాపురముండెడి పీఠాంబకున్॥
కైటభవైరి దైత్య ప్రియకాన్తకు నమస్కరించెనాతండు భక్తితోన్॥

పీఠాపురవాసిని పీఠాంబికయను శ్రీ పురుహూతికాదేవి ఎడమ క్రింది చేతి యందు బంగారు పాన పాత్రనూ, కుడి క్రింది చేతియందు మిగల ముగ్గిన మాదీ (నారదబ్బ) ఫలమును ఎడమపై చేతియందు డాలునూ, కుడిపై చేతియందు లోహదండమునూ ధరించి నాల్గు వీధుల కూడలిలో శ్రీ చక్రపీఠముపై నుండి భక్త కోటికి సకల సౌభాగ్య సమస్త సంపదలను ప్రసాదించుచున్నది. శ్రీ పురుహూతికా అమ్మవారు భక్తులపాట కల్పవల్లి. ఆమెను అర్చించు వార్కి సకల సౌభాగ్య సంపదలు ఆయురారోగ్య భోగభాగ్య అష్టఐశ్వర్యములను ప్రసాదించు చల్లని తల్లి.

పిఠాపురమును సందర్శించుటకు ఒక యోగీశ్వరుడు హిమాలయముల నుంచి వచ్చి, సతీదేవి శరీరములో ఏ అవయములు ఏ చోట్ల పడినవో వివరముగా చెప్పి యున్నారు. ఆ వివరములు భక్తులకు దెలియజేయుటకు ఈ క్రింద వ్రాయుచున్నాము.

# అష్టాదశ శక్తి పీఠములు

1. ఎడమచెవి – శ్రీలంక – క్యాండీదంబులా – శాంకరీదేవి
2. కుడికన్ను – కాంచీపురము (తమిళనాడు) – కామాక్షీదేవి
3. కుడి చేయి – ప్రద్యుమ్నం (చోటిల్లా – గుజరాత్) – శృంఖలాదేవి
4. ఎడమచేయి – క్రౌంచపట్టణము (కర్నాటక) – చాముండేశ్వరిదేవి
5. కుడిచెవి – అలంపూర్ (ఆంధ్ర) – జోగులాంబాదేవి
6. కుడికాలు – శ్రీశైలం (ఆంధ్ర) – భ్రమరాంబాదేవి

7. ముక్కు – కొల్హాపూర్ (మహారాష్ట్ర) – మహాలక్ష్మీదేవి
8. కంఠము – మాహూర్ (మహారాష్ట్ర) – ఏకవీరాదేవి
9. నాలుక – ఉజ్జయిని (మధ్యప్రదేశ్) మహాకాళీదేవి
10. **పిరుదులు – పీఠాపురం (ఆంధ్ర) –పురుహూతికాదేవి**
11. కటిభాగము – జాజిపూర్ (ఒరిస్సా) – గిరిజాదేవి
12. నాభి – ద్రాక్షారామ (ఆంధ్ర) – మాణిక్యాంబాదేవి
13. హృదయం – హరిద్వార్ (ఉత్తరాంచల్) – మానసాదేవి
14. ఎడమకాలు – అలహాబాద్ (యు.పి.) – మాధవేశ్వరీదేవి
15. నోరు – జమ్మూ (జమ్మూకాశ్మీర్) – వైష్ణోదేవి
16. స్తనములు – గయ (బీహార్) – మంగళగౌరీదేవి
17. ఎడమకన్ను – వారణాశి (యు.పి.) – విశాలాక్షీదేవి
18. కపాలం – కాశ్మీర్ (జమ్మూకాశ్మీర్) – సరస్వతీదేవి

ఇవిగాక ఇంకా అనేక దివ్య శక్తి స్థానములున్నాయిని మహాత్ములు చెబుతారు. శక్తి పీఠ సందర్శనము అత్యంత శుభప్రదము.

**గమనిక:** శ్రీ పురుహూతికాదేవి ఆలయము చుట్టూ 18 శక్తి పీఠముల విగ్రహములు కలవు. వాటిని ఆయా క్షేత్రములలోగల అసలువిగ్రముల నుండి నమూనాలు గైకొని తయారు చేయించినాము. దర్శించి తరించ గోరుచున్నాము. **శాశ్వత పూజా స్కీము కలదు.**

# పీఠికాపుర క్షేత్ర- దత్త మాహాత్మ్యము

శ్రీ వాసుదేవానందసరస్వతి స్వామివారు శ్రీ గురు చరిత్ర యందు ఐదవ అధ్యాయములో శ్రీ పాద శ్రీవల్లభ జన్మవృత్తాంతమును వర్ణించారు. ఈ పిఠాపురమున ఆపస్తంభ శాఖీయులైన సుమతీ – రాజశర్మ అను బ్రాహ్మణ దంపతులు ఉండెడివారు. వారికి పాదనేత్రములు లేని ఇద్దరు

కుమారులుండెను. అప్పటికాలములో అంగవైకల్యము కలవారికి వివాహము చేసేవారు కాదు. కావున అట్టి సంతానమువలన వంశాభివృద్ధి కాదు. వారు ఉత్తమమైన సంతతినికోరి పాదగయా క్షేత్రమునగల దత్తాత్రేయ స్వామిని సేవించేవారు.

ఇలా ఉండగా ఒక రోజు వారి ఇంట పిత్ృ కార్యము వచ్చినది. రాజశర్మ ముందుగా భోక్తలను నియంత్రణ చేసినారు. సుమతీదేవి పిత్ృ కార్యమునకు కావలసిన వంట సిద్ధము చేసియున్నారు. అప్పుడు రాజశర్మ స్నానాది పూర్వకృత్యములు నెరవేర్చుట కొరకు పాదగయా క్షేత్రమునకు వెళ్లెను. అట్టి సమయమున పరీక్షార్ధమై దత్తభగవానుడు సన్యాసిరూపమును దాల్చి స్వయముగా వారింటికి వచ్చి సుమతీదేవిని బిక్షను ఇమ్మని కోరెను.

పిఠాపుమునకు పాంచాలపురమని పేరు కూడా యున్నది. త్రిమూర్తి స్వరూపుడైన దత్తాత్రేయస్వామి ప్రతి రోజూ ఏదో ఒక రూపమున బిక్షకు పిఠాపురము వస్తారని ప్రతీతి. సుమతీ, రాజశర్మలకు కూడా ప్రతి నిత్యము అతిథి అభ్యాగతులను ఆదరించే అలవాటున్నది.

సర్వసాధారణముగా పిత్ృకార్యము రోజున భోక్తలు భుజించ కుండా ఎవరికీ ఏమీ పెట్టకూడదు. ఎందుకనగా మనము ఎవరికైనా ఏదైనా ఇస్తే వారి రూపమున పిత్ృదేవతలు ఆ ద్రవ్యము తీసుకొని వెనుకకు మరలిపోతారు.

భర్త ఇంటిదగ్గర లేనప్పటికీ పిత్ృకార్యము పాడవుతుంది అనే శంక కూడా లేకుండా రిక్త హస్తములతో అతిధి వెనుకకు మరలిపోతే పెద్దలందరూ నరకానికి పోతారు అనే ఉద్దేశ్యము చేత నిశ్శంకగా ఆమె యతిరూపియైన దత్త భగవానునికి భిక్ష ఇచ్చినది. ఆమె భక్తికి సంతసించిన స్వామి నిజరూపమున దర్శనమిచ్చి అమ్మా! నీకు ఏమి వరము కావాలో కోరుకోమనెను.

సుమతీదేవి స్వామికి నమస్కరించి స్వామీ! మీరు నన్ను అమ్మా! అని పిలచినారు. ఆ పిలుపు నాయందు సార్థకత చెందునట్లు మీరే నాకు కుమారునిగా జన్మించునట్లు వరము అనుగ్రహించమని కోరినది. అందుకు స్వామి ఒక చిన్న షరతు విధించినారు. "నీ కుమారుడు ఏమి కోరినా కాదన కూడదు" అని చెప్పి స్వయముగా తానే వారింట జన్మించునట్లు వరమును ఇచ్చి అంతర్ధానము చెందినారు.

రాజశర్మ ఇంటికి వచ్చిన పిమ్మట జరిగిన సంగతి అంతయూ సుమతీదేవి ఆయనకు చెప్పినది. సమతీ! నీవు చాలా మంచి పని చేసినావు. మనము చేసినపితృకర్మ ఫలాన్ని ఎవరికి సమర్పణ చేస్తామో ఆ భగవానుడే స్వయముగా వచ్చి భిక్షను స్వీకరించడమే మహాపుణ్యము. మన పితరులు అందరూ తరించినారు. చాలా సంతోషము అని రాజశర్మ సుమతీ దేవిని అభినందించినాడు.

అచిరకాలములోనే సుమతీదేవి గర్భవతియైనది. నవ మాసములు నిండిన తరువాత భాద్రపద శుద్ధ చతుర్థీ శుభ దినమున స్వామి వారింట అవతరించెను. పుట్టిన వెంటనే రాజశర్మ జాతకర్మాదులు నిర్వర్తించి 10వ రోజున నామకరణము చేయుటకు సంకల్పించెను. పండితులు స్వామి పాదహస్తరేఖలను పరిశీలించి ఈబాలుని పాదములయందు శ్రీరేఖ యున్నది కావున **శ్రీపాదుడు** అని నామకరణము చేయవలసినది అని చెప్పిరి. ఇంకనూ ఈ బాలుడు సామాన్యుడుకాడు. మహాయోగి. సర్వవిద్యాపారంగతుడు జగద్గురువు అవుతాడు. ఇతనివల్ల మీ వంశమునకూ మీకూ మంచి కీర్తి ప్రతిష్ఠలు కలుగుతాయి అని చెప్పినారు ఆబాలుని ఆశీర్వదించినారు.

రాజశర్మ పండితులను విశేషముగా సత్కరించి జన్మోత్సవము చాలా వైభవముగా చేసెను. బాల్యముననే స్వామి ఎన్నో లీలా శేషములు

చూపినారు. ఎనిమిదవ సంవత్సరమున ఉపనయనము చేయగా స్వామి ఉపదేశ మాత్రముననే వేదవేదాంగాది సమస్త విద్యలయందు ఆరితేరెను. ఉద్దండులైన పండితులు వేసే ప్రశ్నలకు స్వామి అవలీలగా సమాధానములు ఇచ్చేవారు. విద్యార్థులకు వేద పాఠములు బోధించేవారు.

స్వామికి పదహారు సంవత్సరములు వయస్సు వచ్చేటప్పటికి తల్లిదండ్రులు వివాహ ప్రయత్నము తలపెట్టగా స్వామి వద్దు అని వారించినారు. అపుడు సుమతీదేవి నాయనా! నీ జ్యేష్ఠులైన సోదరులు ఇద్దరూ అంగవైకల్యము కలవారు. పాద, నేత్రములు లేనివారు. వారి వలన వంశక్రమము వృద్ధికాదు. కనుక నీవైనా వివాహము చేసుకొని మన వంశమును వృద్ధి చేసి మాకు ఉత్తర గతులు కలుగునట్లు చేయము అని కోరిరి.

వారి మాటలు విన్న స్వామి మాతా పితరులారా! నేను సామాన్య మానవ కాంతను వివాహమాడే వాడను కాదు. ముక్తి కాంత అయిన యోగశ్రీని మాత్రమే పరిగ్రహిస్తాను (అంటే సన్యాసము స్వీకరిస్తాను అని) మీరు చెప్పినట్లు నా సోదరులు పరిపూర్ణమైన ఆరోగ్యవంతులయితే నేను సన్యాసము స్వీకరించడానికి అభ్యంతరము ఉండదు కదా! వారు నా కంటే పెద్దవారు. వారివల్ల వంశాభివృద్ధి కలిగితే మీకు అభ్యంతరము ఉండదు కదా! అని స్వామి చెప్పి పూర్వము వలెనే సుమతీ దేవికి నిజరూప దర్శనము ఇచ్చి ఇదివరలో తాను పెట్టి షరతు గుర్తు చేసెను.

సుమతీదేవి స్వామిని కనులారా దర్శించి, అనేక విధముల స్తుతించి, తన పెద్దకుమారులు ఆరోగ్యవంతులైతే శ్రీపాదులవారు సన్యసించుటకు అభ్యంతరము లేదని అనుమతి ఇచ్చినది. స్వామి తన సోదరులను దివ్యమైన కరస్పర్శతోనూ అమృతమయమైన కృపాదృష్టి చేతనూ పరిపూర్ణమైన ఆరోగ్యవంతులను చేసిరి.

సుమతీదేవిని దుఃఖించవద్దని వారించి మీ వంశము ఆచంద్ర తార్కార్కమ్మము వర్ధిల్లునని, మీ వంశమందు వేదాది విద్యలు పెంపొందుతాయి అని తరగని సంపదలు మీ ఇంట ఉంటాయి అని అనేక వరములు ఇచ్చి స్వామి తనను స్మరించినవార్కి, మ్రొక్కినవార్కి, అర్చించిన వార్కి సమస్త సంపదలు, సర్వాభీష్టములు ప్రసాదిస్తానని ఈక్షేత్రములయందు సుమతీదేవికి దర్శినమిచ్చిన రూపమున స్వయంభువగా వెలసి ఉంటానని భక్తకోటిని అనుగ్రహిస్తానని – అనేక విధములైన వరములను అనుగ్రహించి స్వామి సన్యసించి, ఉత్తర దిశగా బయలుదేరి అనేక పుణ్యక్షేత్రములు సంచరించి ఆయా చోట్ల దత్త భక్తి మార్గమును ప్రచారము చేసినారు.

కురుపురము (కురుగడ్డ) అను చోట కృష్ణానదీ మధ్యమందు స్వామి బహుకాలము వశించి చాకలివానిని రాజు అగునట్లు అంబయనే ఆమె మూర్ఖ కుమారుని విద్యావంతునిచేసి, మరుసటి జన్మయందు ఆమెకు తాను కుమారునిగా జన్మించునట్లు వరము నిచ్చి తరువాత స్వామి అవతార సమాప్తిగావించిరి. అవతారము చాలించినప్పటికి వల్లభేశుడనే బ్రాహ్మణుని దొంగలు చంపగా స్వామి స్వయముగా వచ్చి తిరిగి అతనిని బ్రతికించిరి. అంతేకాక నేటికీ కూడా పాదగయా క్షేత్రమును సేవించు భక్తులకు కోరిన కోరికలు తీర్చుటయే కాక ప్రతిరోజు ఏదో ఒక రూపమున వచ్చి ఇక్కడ బిక్ష స్వీకరించుట భక్తజనులకు తరచు అనుభవము అగుచుండుట విశేషము. మహాత్ములైన యోగులకు తపోధనులకు నిజరూపముతోనూ, విశ్వాసమున్న సామాన్య భక్తులకు కూడా ఏదో రూపములో వచ్చి తప్పక వారితో మాట్లాడుట మరింత విశేషము.

శ్రీపాద శ్రీవల్లభులు కరుణా సముద్రులు, వారి దయ అపారము. వారి లీలలు పరమాశ్చర్యకరము. స్వామివారి సన్నిధిలో మాలాధారణ

మండల దీక్ష చేసినవారికి కోరిన కోర్కెలు తప్పక నెరవేరును. (మండలదీక్ష కార్తీక శుద్ధ విదియ నుండి మార్గశిర శుద్ధ పౌర్ణమి వరకూ జరుగును) స్వామి సన్నిధిలో శ్రీగురుచరిత్ర సప్తాహపారాయణ చేయువారికి ఉద్యోగార్థులకు ఉద్యోగము, విద్యార్థులకు విద్యాలాభము, వివాహార్థులకు వివాహము, రోగగ్రస్తులకు సంపూర్ణ ఆరోగ్యము, వ్యాపారవేత్తలకు ధనలాభము, నష్టద్రవ్యప్రాప్తి కూడా కలుగును. స్వామి వారికి మండల దినములు ప్రదక్షిణలు 108 చొప్పున చేసినవారికి కూడా పై విధముగా కోరిన కోరికలు సిద్ధించును.

**ఈ స్వామివారి ఆలయములోపూజలు జరిపించుకొనుటకు శాశ్వత పూజా స్కీము కలదు. వివరాలకు దేవస్థానము వారిని సంప్రదించవచ్చును.**

# ఏలానదీ మాహాత్మ్యము

పరమేశ్వరునిచే కాశీనగర బహిష్కృతుడైన వ్యాసమహర్షి భీమమండలమును సందర్శించుటకు శిష్యకోటి సమేతంగా బయలుదేరి వచ్చుచు దక్షిణకాశీగా వినుతికెక్కిన ఈ పుణ్యక్షేత్రమును దర్శించి ఏలానదిలో స్నానముచేసి కేదార కుంభకోణాది పుణ్యతీర్థములతో సమానమైనదిగా గుర్తించి

**"ఏలానదీ వియద్గంగా స్వర్గశ్రీ పీఠాకాపురమ్।**
**అహో ఏలానదీ తస్యా అన్యానద్యః కుతఃసమాః॥**

అని ప్రశంసించెను. పూర్వము గోహత్యానేరము మోపబడిన గౌతమ మహర్షి మరియు ఏలా మహర్షి గోహత్యా పాతకము పోవుటకు తపస్సు చేసిరి. వారిలో గౌతముడు శివుని మెప్పించి గంగను భూమికి తీసుకురాగా అదే "గోదావరినది"గా ప్రసిద్ధి చెందెను.

ఏలామహర్షి అప్సరసల మోహానికి లోబడి తపోభగ్నమై గౌతమముని నదిలో పాయ నీయవలసినదిగా ప్రార్ధించెను. సాగరములో సంగమించిన నది నీకు ఎలా దారి ఇవ్వగలదయా! అని గౌతమముని మేలమాడెను. ఏలా మహర్షి మరింత పట్టుదలతో పరమేశ్వరుని మెప్పించి శివుని జటాజూటములోని గంగయందు స్నానమాడి తన పాపాన్ని తొలగించుకొనెను. తన పేరిట నది ప్రవహించేలాగ వరమియ్యవలసి నదని శివుని కోరగా, శివుడు నీవు పోయిన దారినే ఈ కిమ్మీరసీమలో ఈ గంగ నీ వెంట ప్రవహించును. నీవెక్కడ ఆగిన ఈ గంగ అక్కడే ఆగిపోవును అని శివుడు వరము అనుగ్రహించెను. ఏలామహర్షి నదిని సముద్రములో సంగమింపజేయుటకు తీసుకొని పోవుచూ, ఈ పాదగయా క్షేత్రము వద్దకు వచ్చుసరికి కోడికూత వినపడెను. తెల్లవారుచున్నది అను ఉద్దేశ్యముచేత ఏలా మహర్షి ఈ క్షేత్రములోనే ఆగిపోయెను. అందువలన నదీ కూడా ఇక్కడ వరకు వచ్చి ఆగిపోయినది.

సాగరములో సంగమింపని నది భర్తృవిహీనయైన స్త్రీ వంటిది. అందువలన ఈ నది పిండ ప్రదానాదులకు పనికిరాదని ఋషి విచారించ సాగెను. అప్పుడు పరమేశ్వరుడు సాక్షాత్కారించి నైమిశారణ్యములో కిమ్మిరాసుడు కోరిన వరాన్ని నెరవేర్చుటకు కోడి రూపాన్ని పొందినానని పరమేశ్వరుడు చెప్పెను.

నీవు తెచ్చిన నదీజలము గయాసురుని పాదములున్న పుణ్య తీర్ధములో కలుసుకొనుటవలన దోషములేనిదిగా పవిత్రమైనదిగా ప్రసిద్ధి చెందగలదు ఈ నది నీపేరున ఏలా నదిగా ప్రఖ్యాతిగాంచును అని శివుడు వరమునిచ్చెను. నాటి నుండి నేటివరకు ఏలా నది భక్తులను పునీతులను చేయుచున్నది.

# పాదగయా క్షేత్ర సందర్శన విధి

సర్వపాపహర పుణ్యక్షేత్రమైన పీఠపురపాదగయా క్షేత్రము అతి ప్రాచీనమైన పుణ్య క్షేత్రము. దేవాలయమునకు ఉత్తర ద్వార మహారాజ గోపురము ద్వారా ఆలయములోనికి ప్రవేశించుట ఆచారము. మహారాజ గోపురము బహు శిల్ప సముదాయముతో కూడి అతి సుందరమై చూడగానే మనల్ని ఆకర్షిస్తుంది. రాజగోపురము నుంచి లోనికి ప్రవేశించ గానే ధ్యానముద్రలో నున్న పరమేశ్వరుడు భక్తులకు ప్రధమ దర్శనమిస్తాడు. స్వామిని దర్శించగానే వెనుక ప్రక్కనే ఉన్నది పరమపవిత్రమైన పాదగయ పుష్కరిణి. గయాసురుని పాదములున్న పుణ్యతీర్థము. ఈ పుష్కరిణిలో స్నానము చేయుట వలన సర్వపాపములు పోతాయి. ఈ పవిత్ర తీర్థము నెత్తిన చల్లుకొనుటవలన పునీతులౌతారు.

ప్రాంగణములోనికి ప్రవేశించగానే ధ్వజస్థంభము, ప్రక్కనే ప్రాచీనమైన గయాసురుని పాదముద్రికలు ఉన్నాయి. వాటిని దర్శించి నమస్కరించి గయాపాద తీర్థమును శిరస్సున జల్లుకోవలెను.

ఆ ప్రక్కనే ఆగ్నేయ మూల మొదటనే ఉన్నది పితృ ముక్తికరమైన గయపాద - విష్ణుపాద ఆలయము, పెద్దపాదములు గయపాదములు, చిన్నపాదములు విష్ణుపాదములు. ఈ పాదములపైనే భక్తులు చనిపోయిన తమ పితరుల ముక్తి కొరకు పిండప్రదాన తర్పణములు చేస్తారు. గయలో కేవలము విష్ణు పాదములు మాత్రమే ఉన్నది. ఇక్కడ గయపాదములు, విష్ణుపాదములు ఉండుట చాలా విశేషము. ఇక్కడ పితృ కార్యములు చేయుట చాలా విశేషము.

తరువాత సిద్ధి గణపతి ఆలయము మొదటి పూజలందుకొను ఈస్వామి మూషికవాహనుడై శిఖాయజ్ఞోపవీతధారిగా వెలసిన దివ్యమూర్తి

సిద్ధి ప్రదాత. స్వామివార్కి గణపతి నవరాత్రములు వైభవముగా జరుగును.

వినాయకుని సేవించిన తరువాత త్రిమూర్తి స్వరూపుడు అత్రి వరదుడైన శ్రీదత్తాత్రేయస్వామి ఈక్షేత్రమున సుమతీరాజశర్మలను అను గ్రహించి అవతరించిన దివ్యమూర్తి శ్రీపాద శ్రీ వల్లభ దత్తాత్రేయ స్వామి. స్వామిని దర్శించుటకు దత్తభక్తులు భారతదేశములోని అనేక ప్రాంతముల నుంచీ మరియు విశేషముగా మహారాష్ట్ర, కర్నాటక నుంచి వచ్చి స్వామి వార్ని తప్పక సేవిస్తారు.

**విగ్రహమూర్తి స్వరూపములో నున్న ఏకైక దత్త క్షేత్రము ఈ పాదగయా క్షేత్రములో మాత్రమే ఉన్నది.** మిగిలిన దత్త క్షేత్రములలో దత్తపాదుకలు మాత్రమే దర్శనమగును. స్వామి ఆలయము ప్రక్కనే మూడు కొమ్మలు గల **ఔదుంబర వృక్షము (మేడిచెట్టు)** చాలా మహిమగలది. ఏ చెట్టు అయినా పువ్వులేనిదే కాయ కాయదు. కాని ఈ ఔదుంబరము మాత్రము పువ్వు పూయకుండానే కాయలు కాస్తుంది. ఈ చెట్టు మొదటనే ఉన్న పాదుకలు శ్రీపాదవల్లభుని నిజపాదుకలు వాటికి తాకడమే మహా భాగ్యము. తాకిన వారి జన్మధన్యము.

స్వామివార్కి మార్గశిరమాసములో దత్తజయంతి సప్తాహ మహోత్సవములు. భాద్రపదశుద్ధ చతుర్థి నుండి శ్రీపాద శ్రీవల్లభ జయంతి సప్తాహమహోత్సవములు చాలా వైభవముగా జరుగుతాయి. చూచి తీరవలసినదే.

దత్తుని దర్శించి ప్రక్కనే గల సపరివార సహితుడైన శ్రీ రామచంద్రుని దర్శించవలెను. ఈ స్వామివార్కి శ్రీరామ నవమి రోజున కళ్యాణము అంగరంగ వైభవముగా జరుగును.

శ్రీ జగద్గురు శంకరాచార్య స్వామి సీతారాముల ప్రక్కనే వేంచేసి

యున్నారు. వారి దర్శనము జ్ఞాన ప్రదము. వైశాఖ శుద్ధ పంచమి రోజున శంకర జయంతి వైదిక మార్గమున జరుపుదురు.

ప్రక్కనే హరిహరసుతుడైన అయ్యప్పస్వామివారి ఆలయమును దర్శించ వలెను. అయ్యప్ప స్వామి వద్ద విశేషముగా మాలాధారణలు చేస్తారు. ప్రక్కనే శ్రీవిశ్వేశ్వరస్వామి అన్నపూర్ణాదేవి ఆలయమున్నది. ఈ ఆలయములో వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి 5 రోజులు కళ్యాణోత్సవములు జరుపుతారు.

ఇక్కడ నవగ్రహ ఆలయమున్నది. ప్రతి శనివారము వందల సంఖ్యలోనూ, శనిత్రయోదశి పర్వదినమునందు వేలాదిమంది భక్తులు నవగ్రహ పూజలు, తైలాభిషేకములు జరుపుకొంటారు. ప్రతినిత్యము నవగ్రహజపములు హోమములు భక్తులు జరుపుకుంటారు.

ఆలయ వాయవ్య భాగములో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయము కలదు. ఇది అతి ప్రాచీనమైనది. కుజ దోషమున్నవారు, సంతానము కోరువారు, వివాహము కావలసినవారు శ్రీస్వామివార్కి పాలతో ప్రత్యేక అభిషేకములు ఎర్రని పూలతో విశేష పూజలు చేసుకుంటారు. చాలా నిదర్శనము ఉన్నది. కోరిన కోర్కెలు సిద్ధిస్తాయి.

ఉత్తర భాగములో శివ ధ్యాననిరతుడైన బహుసుందరమూర్తి అయిన చండీశ్వరమూర్తిని దర్శించగానే మనకు భక్తి భావము సంపూర్ణముగా కలుగుతుంది. భక్తులు స్వామిని దర్శించి మూడు సార్లు చప్పట్లు కొడతారు. ఎందుకనగా శివుడు ఎప్పుడూ ఓంకారము జపిస్తూ ప్రణవ ధ్యానములో ఉంటాడు. చండీశ్వరుడు ఎల్లప్పుడూ పంచాక్షరీ జపము చేస్తూ శివధ్యానములో ఉంటాడు. చండీశ్వరుని దగ్గర చప్పట్లు కొడితే ఆయన మనలను చూచి మనము వచ్చినట్లు శంకరునికి చెపుతాడు. అప్పుడు శంకరుడు మనలను అనుగ్రహిస్తాడు.

తరువాత దుర్గాదేవిని దర్శించాలి. **“పీఠాంబికాయా స్సఖీదుర్గా రక్షా పరతయానిశమ్”** అని వ్యాసమహర్షి ఈమెను వర్ణించినారు. ఈ అమ్మవార్కి ప్రతిశుక్రవారము భక్తులుపూజలు విశేషముగా చేస్తారు. దేవీ భక్తులు భవానీ మాలలు ఇక్కడ ధారణ చేస్తారు.

ఈ ఆలయము ప్రక్కనే 18 శక్తి పీఠములతో కూడిన శ్రీ పూరుహూతికా శక్తి ఆలయ సందర్శనము భక్తులకు అనిర్వచనీయమైన ఆనందానుభూతిని కలుగచేస్తుంది. ఈ అమ్మవారి ఆలయములో భక్తులు ప్రతి నిత్యము కుంకుమార్చనలు విశేషముగా జరుపుతారు. అమ్మవార్కి ప్రతి సంవత్సరము ఉగాది నుండి 10 రోజుల మహావైభవముగా శతచండీయాగ పూర్వకముగా వసంత నవరాత్రములు దేవీనామ సంకీర్తనలు, భజనలు వేదస్వస్తులు జరుగును.

దసరా నవరాత్రులు కూడా అత్యంత వైభవముగా జరుగుతాయి. **ప్రతీ మానవుడు కనీసము జన్మకు ఒకసారి అయినా దర్శించి తరించవలసిన శక్తిపీఠము పిఠాపురము శ్రీ పురుహూతికాదేవి.**

పిమ్మట క్షేత్రపాలకుడైన కాలభైరవుడుఈ ఆలయ ఈశాన్య భాగము ఉన్నాడు. వ్యాసమహర్షి **“ వ్రీడాశూన్య కటిర్దేవ స్తిష్ఠతి క్షేత్ర పాలకః”** అని దిగంబరుడైన కాలభైరవుని దర్శించడము చాలా ముఖ్యము.

తరువాత ప్రధానాలయ నంది మండములో నున్న నందీశ్వరుడు మనలని ఆకర్షించే బహుసుందరమూర్తి. లేపాక్షి నంది తర్వాత అంత సుందరమైన విగ్రహం అని పెద్దలు చెపుతారు. ముఖ్యముగా సాలగ్రామ శిలా నిర్మితమైన ఈ ఏకశిలా నందిని ముట్టుకొని ఏకాగ్రతతో ధ్యానిస్తే జీవనాడీస్పందన తెలుస్తుంది. నందీశ్వరుని ప్రార్థించి ప్రధాన ఆలయము లోనికి ప్రవేశించాలి.

అంతరాలయములో ప్రవేశించగానే గయసుర సంహారార్ధము కోడిరూపము ధరించిన శివుడు లింగస్వరూపుడై శ్రీ కుక్కుట లింగమూర్తిగా ఆవిర్భవించిన స్వయంభువమూర్తి. స్వామిని ఏకాగ్రతతో ధ్యానించగానే భక్తులు దివ్యమైన ఆధ్యాత్మికానుభూతికి లోనవుతారు. స్వామివార్ని వ్యాసమహర్షి ఈ విధంగా వర్ణించారు. **'అధాభజతమౌనీశో దేవేశం భక్తవత్సలమ్। విశ్వాత్మకం మహాభాగం శాశ్వతం కుక్కుటేశ్వరమ్॥"** భక్తవత్సలుడు దేవతలకు ప్రభువు తనలోనే సకల చరాచరజగత్తు ఇముడ్చుకున్న మహానుభావుడు నిత్యుడు శాశ్వతుడు అయిన కుక్కుటేశ్వర స్వామికి నమస్కరించుచున్నాను అని స్కాందపూరాణములో వ్రాసినారు. శ్రీ స్వామివారికి ప్రక్కనే ఉన్న అమ్మవార్ని హుంకారిణీ దేవి అంటారు. **"హుంకారిణీం మహాశక్తి మసేవత శివప్రియామ్"** కుక్కుటేశ్వరుని ప్రియ భార్య అయిన అమ్మవారు ధూమ్రలోచనుడు అనే రాక్షసుని హుంకార మాత్రము చేతనే వధించినది. కావున హుంకారిణీదేవి అని ఈ క్షేత్రములో వెలసియున్నది.

శివాశివులను దర్శించిన వారు శ్రీస్వామివార్కి వామభాగములో ఉన్న ఉపాలయములో గల శ్రీరాజరాజేశ్వరీదేవిని దర్శించవలెను. ఈ అమ్మవార్కి కూడా భక్తులు ప్రతి నిత్యము కుంకుమార్చనలు హెచ్చుగా జరుపుతారు. ప్రతి శుక్రవారము పౌర్ణమిరోజు విశేషముగా పూజలు, మాసశివరాత్రి రోజున లక్ష కుంకుమార్చనలు జరుపుతారు.

శరన్నవరాత్రములలో శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవార్కి విశేషముగా పూజలు 9 రోజులు వివిధరకములైన అలంకారములు చేస్తారు. ఈ తొమ్మిది రోజులు ప్రతిరాత్రి అన్న సమారాధలు కోలాహలముగా అత్యంత వైభవముగా జరుగుతాయి.

# ఈ క్షేత్రమునందు జరిగే ఉత్సవ వివరములు

**ఉగాది తెలుగు సంవత్సరాది** సందర్భములో శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉగాది పూజ - పంచాంగ వితరణ. ఉగాది పచ్చుడి పంచి పెట్టుట జరుగును.

శ్రీ పురుహూతికా శక్తిపీఠములోఉగాది రోజున కలశస్థాపన పంచాంగశ్రవణము పండిత సత్కారము మరియు **శ్రీ పురుహూతికా అమ్మవార్కి చండీయాగ సహిత వసంత నవరాత్ర మహోత్సవములు** 10 రోజులు చాలా వైభవముగా జరుగును.

**వైశాఖ శుద్ధపంచమి శంకరజయంతి** సందర్భముగా శ్రీ శంకరా చార్యస్వామివార్కి ఉదయము అభిషేకము. సాయంత్రము వేద పారాయణ వసంతపూజ, ఉపన్యాసములు జరుపబడును.

**వైశాఖ శుద్ధ ఏకాదశినాడు** శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి శ్రీ అన్నపూర్ణదేవిల కళ్యాణోత్సవములు ఐదురోజులు జరుగును.

**వైశాఖ పౌర్ణమి** రోజున సాయంకాలము విద్యుద్దీపాలంకరణతో వివిధ రకములైన మేళతాళములతో బాణాసంచాతో భక్త జనసందోహముతో తెప్పోత్సవము మహా (తొలి ఏకాదశి) వైభవముగా జరుగును.

**ఆషాఢ శుద్ధ ఏకాదశి** రోజున ఉదయము నందీశ్వరునికి అభిషేకము. నంది మెడకి శెనగలు కట్టుట. అరటి పళ్ళ గెలలు కట్టుట. సాయంకాలము నంది ఉత్సవములు వివిధ రకములైన మేళతాళములుతో పలురకాల బాణాసంచాతో వేద స్వస్తివాచకములతో భక్త జనుల ఆనందకోలాహలముతో **నభూతో నభవిష్యతి** అను రీతిలో జరుగును.

నందీశ్వరునికి ఇంత పెద్ద ఉత్సవము మరి ఏ దేవస్థానములోనూ జరుగదు.

**శ్రావణ మాసములో** శుక్రవారములలో మరియు వరలక్ష్మి వ్రతమురోజు శ్రావణపౌర్ణమి రోజున వేలాది భక్తులు శ్రీ అమ్మవార్లకు కుంకుమార్చనలు జరుపుదురు.

**భాద్రపద శుద్ధ చతుర్థి** నుండి ఏడు రోజులు శ్రీపాద శ్రీ వల్లభ జయన్తి ఉత్సవములు వైభవముగా జరుగును. శ్రీ సిద్ధి వినాయక స్వామి వారికి గణపతి నవరాత్రి మహోత్సవములు మహా వైభవముగా జరుగును.

**భాద్రపద బహుళ పాడ్యమి** నుంచి భాద్రపద బహుళ అమావాస్య వరకు మహాలయ పక్ష సందర్భముగా గయ పాదములు విష్ణు పాదములు ఆలయములో అనేక ప్రాంతముల నుంచి భక్తులు వచ్చి తమ పితృ దేవతల ముక్తి కొరకు మహాలయ శ్రాద్ధ పిండ ప్రదాన తర్పణములు నిర్వహించుకొందురు. ప్రతిరోజూ కూడా ఎంతో కొంతమంది వచ్చి ఇక్కడ ప్రత్యేకముగా పితృ కార్యములు చేయుట విశేషము.

**ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుండి శరనవరాత్రములు విజయ దశమి** వరకు జరుగును. నిత్యము శ్రీ చక్రార్చనలు, మహాపూజలు, అన్న సమారాధనలు జరుగును. విశేషముగా శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవార్కి తొమ్మిది రోజులు తొమ్మిది రకముల ప్రత్యేక అలంకరణలు, శ్రీ పురుహూతికా దేవికి ప్రత్యేక పూజలు అంగరంగ వైభవముగా జరుగును. దసరా ప్రత్యేక పూజలు చూచి తీరవలసినదే. వర్ణింప శక్యము కాదు.

**ఆశ్వీయుజ బహుళ పంచమి** నుండి పిఠాపురం మరియు పరిసర ప్రాంతముల నుండి వచ్చుభక్తులు వందలాది మంది శివ మండల దీక్ష మాలాధారణ శ్రీ కుక్కుటేశ్వరస్వామివారి సన్నిధిలో చేస్తారు.

**కార్తీకమాసములో** ప్రతిరోజు మరియు **సోమవారములు. ఏకాదశులు పౌర్ణమి – అమావాస్య మాసశివరాత్రి** రోజులలో శ్రీ కుక్కుటేశ్వరస్వామి వార్కి అభిషేకములు ఏకాదశ రుద్రాభిషేకములు, లక్ష బిల్వార్చనలు – రుద్రయాగములు జరుపుకొందురు. వేలాదిగా భక్తులు పుణ్యస్నానములు ఆచరిస్తారు. **కార్తీక శుద్ధ చవితి** రోజున నాగులచవితి సందర్భములో సుబ్రహ్మణ్యేశ్వరునికి పాలతో అభిషేకము విశేషముగా జరుగును. **కార్తీక పూర్ణిమి** రోజున విశేష పూజలు జ్వాలాతోరణము అనే ఉత్సవము జరుగును.

**కార్తీక శుద్ధ విదియ నుండి పెక్కుమంది దత్త భక్తులు బహుదూర ప్రాంతములవారు కూడా దత్త దీక్ష మాలాధారణము చేస్తారు.**

**మార్గశిర శుద్ధ పాడ్యమి** రోజున పోలి పాడ్యమి సందర్భముగా వేలాది మంది భక్తులు పుణ్య స్నానములు చేస్తారు.

ఆ రోజు శివదీక్షాపరులు దీక్షా విరమణ, శ్రీ కుక్కుటేశ్వరస్వామి వార్కి రుద్రయాగము విశేష పూజలు జరుపుతారు.

**మార్గశిర శుద్ధ షష్ఠిరోజున** సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భముగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్కి ప్రత్యేక పూజలు క్షీరాభిషేకములు ప్రత్యేకముగా జరుగును.

మార్గశిర శుద్ధ నవమి రోజు నుండి పాదగయా క్షేత్రములో శ్రీ దత్త జయంతి సప్తాహ మహోత్సవములు ఏడు రోజులు మహా వైభవముగా జరుగును. దేశములోగల అనేక ప్రాంతముల నుండి వేలాది మంది భక్తులు ఈ ఉత్సవములలో పాల్గొనుట విశేషము

అలాగే ధనుర్మాస పూజలు మరియు ధనుర్మాసములో వచ్చే పూర్ణిమను **త్రయ స్త్రింశత్కోటి పూర్ణిమ** అంటారు. ఆరోజు శ్రీ రాజ

రాజేశ్వరీ సమేత శ్రీ ఉమా కుక్కుటేశ్వరస్వామి వార్కి ప్రత్యేక పూజలు చేసి ఉత్తర ద్వారము ద్వారా కైలాస ప్రవేశ మహోత్సవములు గ్రామోత్సవము జరుపుతారు. భగవంతునితో ఉత్తర ద్వార ప్రవేశము చేస్తే మనం చనిపోయిన తరువాత కైలాసానికి వెడతాము అని పెద్దలు చెపుతారు.

**మకర సంక్రాంతి** పండుగ మూడు రోజులు ప్రత్యేక పూజలు, నగరోత్సవములు జరుపుట ఆచారము.

విశేషముగా **మాఘ మాసములో శని, ఆదివారములు, ఏకాదశులు, రథసప్తమి** సందర్భములలో వేలాది మంది భక్తులు నిత్యము పుణ్యస్నానములు చేయుదురు.

**మాఘ బహుళ ఏకాదశి** నుండి ఆరు రోజులు **శ్రీ స్వామివారి కళ్యాణమ హోత్సవములు** వేద మంత్రముల ఘోషతో, వివిధ రకములైన మేళతాళములతో పలురీతులైన బాణా సంచాలతో, నృత్య, గీతాది సమస్తోపచారములతో పూర్వాచార సాంప్రదాయ పద్ధతిలో లక్షలాది భక్త జనసందోహముతో మహా వైభవముగా జరుగును.

ఈ ఉత్సవములలో ఉదయం సాయంకాలముల యందు వివిధరకములైన వాహనములపై నగరోత్సవము జరుగును.

**మహాశివరాత్రి** రోజున ప్రత్యేకముగా సుమారు 3 లక్షల మంది పుణ్యస్నానములు ఆచరించుటయూ, **అమావాస్య రోజున రథోత్సవము నభూతో నభవిష్యతి** అను రీతిలో జరుగును. జన్మానికి ఒక శివరాత్రికి అయినా ప్రతీ మానవుడు ఈ ఉత్సవము చూచి తీరవలసినదే. ఈ వైభవము వర్ణించుట వేయి తలలు రెండు వేల నాలుకలుకల ఆదిశేషునకు కూడా వర్ణించతరము కాదని పెద్దలు చెబుతారు.

**ఫాల్గుణ శుద్ధ పాడ్యమి విదియలలో శ్రీ పుష్పోత్సవము** కడు రమణీయముగానూ, కన్నుల పండువగానూ, వివిధ వాద్య సహ కారములతో ఏకాంత సేవా గానము శ్రవణానందకరముగానూ, శ్రీ స్వామివార్లు, శ్రీ అమ్మవార్ల ఊయల సేవ – పవళింపు సేవ అత్యంత హృదయానందకరముగానూ జరుగును.

**ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి హోళికా పూర్ణిమ** సందర్భములో వసంతోత్సవము (రంగుల జల్లుకునే హోళీ పండుగ) శ్రీ స్వామివారి కళ్యాణము 16 రోజుల పండుగ కన్నుల పండుగగా జరుగును.

# శ్రీ కుంతీమాధవ దర్శనము

**పాదగయా క్షేత్రమునకు క్షేత్రపాలకులు శ్రీ కుంతీ మాధవస్వామి వారు. వారిని దర్శించనిదే పిఠాపుర క్షేత్ర సందర్శన ఫలము లభించదు.**

శ్రీ కుంతీమాధవస్వామి ఆలయము కూడా పరమ ప్రాచీనమైన శ్రీవైష్ణవ దివ్యక్షేత్రము. ఈ క్షేత్రమును కూడా వ్యాసమహర్షి సందర్శించి ఈ క్రింది విధముగా స్కాందపురాణ భీమ ఖండమున వర్ణించియున్నారు.

**"మాధవో మోదతే తత్రయత్ర కుంతీ పితృష్వసా॥"** మేనత్తయైన కుంతీదేవిచేత పూజింపబడిన స్వామి కుంతీమాధవస్వామిగా ఈ క్షేత్రమున వేంచేసియున్నారు. **"సకుంతీ మాధవందేవం పూజయా మాసవా క్సుమైః"** ఈ కుంతీమాధవస్వామిని తాను స్వయముగా స్తోత్రములతో అర్చించి నట్లు కూడా వర్ణించి యున్నారు.

శ్రీస్వామిని గూర్చి ఇతిహాసము కలదు. పూర్వ కాలములో ఒకానొకప్పుడు ఇంద్రుడు వృత్రాసురుడనే రాక్షసుని సంహరించెను. వృత్రాసురుడు త్వష్ట ప్రజాపతిచే ఇంద్రుని సంహరించుటకు సృజించబడిన

వాడు. బ్రాహ్మణుడైన వృత్రుని సంహరించగా ఇంద్రునకు బ్రహ్మహత్యా దోషము వచ్చినది.

ఇంద్రుడు బ్రహ్మహత్యానివృత్తి కొరకు ఐదు విష్ణు ప్రతిష్ఠలు చేసెను. (1) వారణాశి (2) ప్రయాగ (3) పిఠాపురం (4) రామేశ్వరము (5) అనంత పద్మనాభము (కేరళ).

కాశీ క్షేత్రములో ప్రతిష్ఠించిన స్వామి బిందు మాధవునిగానూ, ప్రయాగలో ప్రతిష్టించిన స్వామి వేణీ మాధవునిగానూ, పిఠాపురములో ప్రతిష్టించిన స్వామి కుంతీ మాధవునిగానూ, రామేశ్వరములోని స్వామి సేతుమాధవునిగానూ, అనంతపద్మనాభములోని స్వామి సుందర మాధవునిగానూ ప్రసిద్ధి చెందినారు.

పిఠాపురమున ఉన్న మాధవస్వామిని శ్రీకృష్ణుని మేనత్తయైన కుంతీదేవిచే అర్చించిబడినాడు. కావున స్వామి కుంతీమాధవునిగా ప్రసిద్ధి చెందినారు.

శ్రీ కుంతీమాధవ స్వామి కృతయుగమున ప్రతిష్టించబడి దేవేంద్రునిచే పూజలందుకొని, త్రేతాయుగమున శ్రీరామునిచే పూజించ బడి ద్వాపరయుగమున పాండవ మాతయైన కుంతీదేవిచే అర్చనలందు కొని కలియుగమున ఎందరో భక్తులను అనుగ్రహించుచున్న స్వామి ఈ కుంతీ మాధవ స్వామి. భక్తులందరూ ఈ స్వామివార్ని సేవించి పాద గయా క్షేత్ర సందర్శన సంపూర్ణఫలాన్ని పొంది ఆయురారోగ్య భోగ భాగ్య అష్టైశ్వర్యములను పొంది తరించగోరుచున్నాము.

ఈ క్షేత్రము దక్షిణ మధ్యరైల్వే హౌరా చెన్నై మెయిన్ లైనులో సామర్లకోట అన్నవరం మధ్యలో పిఠాపురం స్టేషన్ కలదు. స్టేషన్ నుండి ఒక కిలోమీటరు దూరము. **పాదగయ** అని అడగవలెను. **రోడ్డు మార్గము :** కాకినాడ నుండి అన్నవరం వెళ్ళే దారిలో కాకినాడకు 18 కిలోమీటర్ల దూరములో 214 హైవేలో కలదు

# పీఠికాపురం ఐతిహాసిక ప్రసక్తి

ఇలా పురాణ ప్రసిద్ధి పొందిన ఈ పిఠాపురం ఇతిహాసికముగా కూడా సుప్రసిద్ధము. క్రీస్తు శకారంభము నుండి ఎందరో రాజులకు ఇది రాజధాని నగరంగా వుండినట్లూ ఈ పిష్టపురం కోట శత్రునిర్భేద్యమైన దనీ, ఇంతవరకూ పరిశోధింపబడ్డ శాసనాల వల్ల తెలుస్తూంది. క్రీ॥శ॥ 210వ సంవత్సరంలో అంటే ఇప్పటికి సుమారు 18 శతాబ్దాల పూర్వం ఆంధ్రరాజులయిన శాతవాహనుల పాలనలో ఉన్నది. అనేక శాసనాలలో దీని నామం పిష్టపురంగా వుంది. కొన్ని శాసనాలలో **'పిఠాపురము'** అనీ **శ్రీపీఠమని** ఉంది. పురుహూతికాదేవి పరంగా **పురుహూతికాపురం** అని **పురుహూతికా** పట్టణం అని కూడా ఒకప్పుడు వాడుకలో ఉన్నది.

పిఠాపురాన్ని గురించి తన భీమేశ్వర పురాణం తృతీయాశ్వాసంలో ప్రశంసించి వర్ణించిన 14వ శతాబ్దము వాడైన శ్రీనాథ కవిసార్వభౌముడు ఈ పట్టణనామం **పీఠికాపురం, పిఠాపురము, పీఠా పట్టణము** అని మూడు విధాల చెప్పాడు. నామంలోని ఈ భేదాలను ఛందోబద్ధంగా వ్రాసే పద్యాలలో గణం సాధించడం కోసం చేసిన మార్పుగా మనం గ్రహించుకోవచ్చు. ఇలా ఈ పిఠాపురం మిక్కిలి ప్రాచీనమైన పట్టణమని చెప్పడానికి నిదర్శనాలు చాలా ఉన్నాయి.

ఇక్కడున్న శ్రీ కుక్కుటేశ్వరాలయం, కుంతీమాధవుని ఆలయం కూడా చాలా ప్రాచీనమైనవి. 1186 వ సం॥రంలో వెలనాటి చోళ వంశజుడైన మూడవ గొంకరాజు భార్య **'జయాంబికా'** ఈ కుక్కుటేశ్వర స్వామికి **నవఖండ్రవాడ** గ్రామం దానమిచ్చినట్లు, అలాగే 1195 లో కోన మండలాధిపతులు శ్రీ కుంతీమాధవ దేవునికి **ఓదూరు** గ్రామం దానిమిచ్చినట్లు శాసన పరిశోధకులు వ్రాసారు. 1433లో వాశిరెడ్డి

పోకినీడు కుంతీమాధవునికి మండపం కట్టించి తాడితోట వేయించుటాది పెక్కు పనులు చేయించినట్టూ ఈయనే శ్రీ కుక్కుటేశ్వరాలయంలో అయిదు ప్రతిష్ఠలు చేయించినట్టు కుంతీమాధవస్వామి దేవాలయంలో స్థంభములపై గల శాసనాలలో ఉన్నట్టు పరిశోధకులు తెలిపారు.

# పిఠాపురము దేవతల నిర్మాణము

అలా ద్వాదశ పుణ్యక్షేత్రాలలోనూ ఒకటిగా పేర్కొన్న ఈ పిఠాపురం పురాణేతిహాస ప్రసిద్ధం, దేశ ప్రఖ్యాతమైన త్రిగయల్లోను **"పాదగయ"** –శివక్షేత్రాలలో **"కుక్కుటేశ్వరం"**, పంచమాధవములలో **"కుంతీ మాధవము"** – శ్రీ మహాదేవి అష్టాదశ పీఠాల్లోనూ **"పురుహూతికా"** పీఠం ఇలా, **దేవీ శివ విష్ణు దత్త గయాక్షేత్ర**మైన ఈ పీఠికాపురం పుణ్యక్షేత్రాలలో సుప్రసిద్ధం.

మనదేశంలోని పంచరామాలలోనూ కుమారా రామా క్షేత్రంలోని ఈ పీఠాపట్టణం (పీఠికాపురం) దైవ నిర్మితమైనదని భీమేశ్వర పురాణంలో శ్రీనాథ కవిసార్వభౌముడు ఇలా వర్ణించాడు.

> **"కుంతీమాధవ దేవునకు విశ్రాంతి ప్రదేశంబును,**
> **హుంకారిణీ మహాదేవికి విహారసంకేత భవనంబును,**
> **పీఠాంబికా లక్ష్మి కాటకూటంబును, హేలాసానికి హాలా**
> **పానగోష్టి మంటపంబు ననందగి భూతభేతాళ ఢాకినీ**
> **ప్రేతరంకభైరవ వ్రాత నిర్మిత ప్రకారవప్రహట్టకుట్టిమంబగు**
> **"పీఠాపట్టణంబు"**

అంటూ వ్యాస మహర్షి తన శిష్యగణంతో అటువంటి పిఠాపురం వచ్చినట్లు చెప్పాడు.

# IMPORTANCE OF PIRTAPURAM

***Adha Vindhya chalopante trilingotkala desayoh***
***Sandhow sameepe sree bheema mandalasya purottamam***
***Navakhandanvita khandala kshone mandala mandanam***
***Nana samruddhi sampannam vikhyatam kshetra muttamam***
***Kedara kumbha konadi punya Kshetra samam mahat***
***Pithapuram munivaro nija shishyia sahavishat***

It is the brief history of Paadagaya Kshetram which is one of the important Astadasa Peetha's, situated at Pithapuram in East Godavari District in Andhra Pradesh. It is described in the third chapter of Bheema Khanda and of Skandapurana

Bhima Mandalam consists of Andhra , Orissa border at the foot of the Vindhya Mountains. It is the best piece of land out of nine divisions of land with all kinds of crops and gardens. Pithapuram has become famous as a sacred and holy piligrimage, in this land. Pithapuram is equally holy and sacred place with 'kedaram' in North India and 'kumbhakonam' in South India. This place was visited by the sage Vyasa with his disciples and it was written in Bhimakhanda of Skandapurana, one of the eighteen epics.

The great poet, 'Srinadha' wrote in the third chapter of 'Bheemeswara purana' in the following way. “The following four

places give salvation or 'Moksha', they are (banaras), Varanasi, Kedaram, Kumbhakonam and Pithapuram (Kukkuteswara Stanamu) Pithapuram has become paadagaya keshetram.

In olden days, KRUTAYUGA there was a demon king, Gayasura, By his austere penance and sacrifice he got kingship on heaven and ruled the three lokas (Swarga, Marthya, Patalam) He was ruling three lokas by the result of sacrifices made by sages. Defeated by Gayasura Lord Indra and other deities approached Trimurthies (Brahma, Vishnu and Maheswara) for restoration of their position. Trimuthies in the guise of brahmins visited Gayasura.

Gayasura used to fulfill the desires of the people who asked him by virtue of his kind and charitable qualities. By his mere visit, even sinners used to get rid of their sins and reached heaven. Gayasura received them warmly and worshipped with utter respect, (Arghya and Padya) and received their blessings. He asked them to tell the cause of their arrival. Then they told him that they were going to perform a sacrifice for universal peace. On his asking, (Trimurhies) they told to offer a sacred place to perform the sacrifice. He promised to provide the place. They asked to give his body as it was a holy place to perform the sacrifice. He agreed for it.

They gathered material, sages and deities and requested Gayasura to commence yaaga (Sacrifice). The Gayasura extended his body form from Gaya in Bihar State to pithapuram in Andhra State as asked them to start sacrifice (yaaga) They started yaaga on his chest.

Yaaga was intended to finish in seven days, counting everyday, from early in the morning (i.e. cock crowing time). After six days, the deities prayed to lord Eswara to spoil the Yaaga. Then lord Eswara in the form of a Cock at midnight (lingodhbhava kala), (before early in the morning) sounded "Kokkuroko," Gayasura thought that the Yaaga was over and moved his body. Then they were ready to kill Gayasura as he spoiled their sacrifice. Gayasura accepted for this. By pleasing with the words of Gayasura, they asked him to request them a boon. Then Gayasura told them that he had no personal desires. But for the benefit of the world, he requested to be Vishnu at his head, at naval cavity Brahma, and at feet Eswara in the form of cock, permanently. These three places should be treated as holy places and if anybody performed shraddha karmas in these places, their fore fathers would reach salvation without rebirth.

**1. SHIROGAYA:** It is famous in Bihar as "Gaya". Here Vishnu is worshipped in the form of Gadadhara even today. This is one of Eighteen Shaktipeethas. The Shakti peetha is called "Maangalya Gowrika"

**2. NABHIGAYA :** This is in Orissa state, near Jajipur railway station as Nabhi Gayakshetra. Here deity is Brahma. This is one of eighteen Shaktipeethams. Odayne Girijadevi. This Shaktipeetam is called with the name of Girijadevi.

**3. PAADAGAYA :** Pithapuram in East Godavari, in Andhra Pradesh became famous as Paadagaya. The feet of Gayasura lied in the pool infront of the temple. The primal deity of this

place is Lord Siva in the form of cock. Even to-day he is receiving offerings by the devotees. This pillgrimage is also treated as one of Eighteen shakti peethas. as **"Peethayaam Puruhutika"**. This shakti peetham is famous with the name of Puruhutika.

# HISTORY OF ASTADASA SHAKTHI PEETAS

The Pithapuram Piligramage is tenth shakti peeta in Astadasa shakti peethas. As the seat place (Peetha) of Satidevi has fallen on this place, it is called Pithapuram.

In olden days, Daksha Prajapati belonged to moon dynasty made Lord Shiva as his son-in-law by offering his eldest daughter Satidevi. In course of time, there was a dispute between Lord Shiva and Dakshaprajapati. So, wanted to perform a Yaaga without Lord Shiva. He invited Yaksha, Garuda, Gandharva, Kinnera, Kimpurusha, Maharshis and devas except Lord Shiva. On hearing this satidevi felt sad and wanted to know cause for it. She loved her parents. Satidevi went to Yaaga uninvited.

There Satidevi was disgraced and left her life near Yaaga. After destricution of Daksha Yaaga Lord Siva took the deadbody of Satidevi on his shoulders and was wandering in the world. For the of the universe Vishnu divided the body of Satidevi into 18 pieces with his Sudarshana Chakram. One piece fell into Lanka (Ceylon) and the remaining 17 pieces fell in India and the 18 parts are treated as 18 Shakti peethas, they are:

| | | |
|---|---|---|
| 1. | Lankayam Sankaree Devi | Sri Lanka (Ceylon) Shankareedevi |
| 2. | Kamakshee Kanchikapure | Kancheepuram (Tamilnadu), Kamakshidevi |
| 3. | Pradhyumne Srunkhaladevi | Pradyumnam (Gujarat) Srunkhaladevi |
| 4. | Chamunde Krowncha Pattane | Mysore (Karnataka) Chamundeswari |
| 5. | Alampura Jogulamba | Alampura (Kurnool Dist Andhra) Jogulamba |
| 6. | Srisaile Bhramrambika | Srisailam (Kurnool Dist Andhra), Bhramramba |
| 7. | Kolhapure Mahalakshmi | Kolhapur (Maharastra), Mahalakshmi |
| 8. | Mahurye Eka Veerika | Mahur (Maharastra), Ekaveeradevi |
| 9. | Ujjayinyam Mahakalee | Uyyayini (Madya Pradesh) Mahakali |
| 10. | **Peethayam Puruhutika** | **Pithapuram, (E.G.Dist., Andhra) Puruhutika devi** |
| 11. | Odyane Girija Devi | Jajpur (Orissa) Girija Devi |
| 12. | Manikye Daksha Vatika | Daksharam (E.G.Dist, Andhra ), Manikyamba |
| 13. | Hari Kshetrekamarupee | Haridwar (Uttarpradesh) Manasadevi |

| | |
|---|---|
| 14. Prayage Madhaveswari | Allahabad (Uttarpradesh) Madhaveswari |
| 15. Jvalayam VaishnaviDevi | Jvala (Jammu Kashmir), Vaishnodevi |
| 16. Gaya Mangala Gowri | Gaya Mangala Gowri (Bihar) |
| 17. Varanasyam Visalakshi | Kasee ( Uttarpradesh), Visalakshi |
| 18. KamiretuSaraswatee | Kashmir (Kashmir), Saraswati |

# PEETHAYAM PURUHUTIKA

The Place became famous in Pithapuram as the seat place of Satidevi has fallen here. This is tenth peetha inAstadasa Peethas. The sage Vyasa described this peetha in Bheemakhanda of skandapurana in this following way.

*Slo. "Tatra peethambikam shaktim kaitabhantaka vallabham*
*Varadaam tatpurabhyarna srungataka maheesthitam*
*Hiranmayam panpatram supakvam matulungakam*
*Khetakam lohadandancha Dharayantee Karmmbujaiah*
*Sarvalokaika Jananeem, laksheem bhaktya nanama saha."*

Lakshmi, who is wife of Mahavishnu and who gives boons, has golden goblet, riped citrus media shield and metalic stick in hands. She is universal mother. Vyasamaharshi saw her and made namaskarams (or worshipped) “Puruhutena, Upasita devi puruhutika etyabhidheeyate” On one occasion Lord Puruhut

(Indra) made penance, for killing Vrutrasura Peethambika (Lakshmi) became famous as puruhuthikadevi by killing him.

Kavi Sarvabhowma Srinadha described peethambika in Telugu Bheemeswara epic in the following way.

*"Hatakapana Patrayu, Naragabandina matulungamun,*
*Khetamu, lohadandamu nogin dhariyinchi puropakantha,*
*Srungata bhoomi bhagamuna kapuramundedi peethambakun,*
*Kaitabha vairidaitya priyakantaku namaska rinchenatandu*
*bhaktiton"*

# PITHAPURAM DATTA PILIGRIMAGE

The son of the sage Atri and the holy lady Anasuya was Dattathreya, having three forms of the lord's Brahma, Vishnu and Maheswara. He was born in Paadagaya Kshetram at Pithapuram. This is written in fiftieth chapter of Gurucharitra written by Sree Vasudevada Saraswati Swamy in the following way.

In the (delta) plain of the "Eela river", in Pithapuram Kshetra there lived Sumati and AppalarajuSarma shrotriya brahmin couple. They practised vedickaramas with holiness. Sri Rajasarma made sacrifices with sacredness. He always performed five sacrifices to satisfy devas, forefather sages, and brahmins. Sumathi also followed her husband in all aspects,doing the service of her husband as a true devoted wife by Purvajanamkarma, they had no good children. The two sons born to them were blind, deaf and dumb. So they were feeling sad

always. They always worshipped Dattadeva in Paadagaya Kshetra with utter devotion. One day, the annual ceremony of his father came. Sumathi was preparing, everything for that ceremony. To test them, Dattatreya came in the guise of a sage for Bhiksha. At that time Raja sarma was not in the house. Sumati gave Bhiksha to the sage without thinking break of Ceremony. Dattatheya was pleased very much for that and asked Sumati to ask for any boon. Then Sumati requested him to be born as their son. He granted that boon as they were his true devotees. Afterwards Raja Sarma came and knew this news and felt glad. He thought that it was not error to give bhiksha and it would satisfy his forefather. Then they finished ceremony. Dattatreya was born as a son Sri Paada Srivallabha to sumati and Raja Sarma couple. Swamy showed many sports (leelas) even in childhood and boyhood, and took sanyasam in boyhood he removed physically handicapped nature of his brothers on his mother's request. He showed Jnanayoga to the devotees and he fulfilled their desires. By his powers, he made foolish people into wise men, the poor into the rich, the couples infertility (without children) into the couple of fertility (with children) ordinary people into Lords. Sripada Sri Vallabha was born in Paadagaya Kshetram. We have to see here swamy old temple as it is a divine place.

# శాశ్వత పూజా పథకము వివరములు

స్వయంభువమూర్తియైన శ్రీ కుక్కుటేశ్వర స్వామివార్కి శ్రీ దత్తాత్రేయ స్వామివార్కి 300-00 రూపాయలు పైబడి చెల్లించినచో దాతలు కోరిన రోజున సంవత్సరమునకు ఒకమారు అభిషేకము జరిపి ప్రసాదము పోస్టు ద్వారా పంపబడును.

శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవార్కి, శ్రీ పురుహూతికా అమ్మవార్కి 300-00 రూపాయలు పైబడి చెల్లించి నచో దాతలు కోరిన రోజున సంవత్సరమునకు ఒకమారు కుంకుమార్చన జరిపి పోస్టు ద్వారా ప్రసాదం పంపబడును.

గమనిక: దాతలు సొమ్ము చెల్లించిన తరువాత ఒక సంవత్సరము గడచిన తర్వాత పూజలు జరిపించడును

ఇట్లు

**కార్యనిర్వహణాధికారి**

శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి దేవస్థానం

పాదగయా క్షేత్రము, పిఠాపురం - 533 450.

ఫోన్: 08869 -252477

విరాళములు పంపదలచిన దాతలు ఈ క్రింది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిఠాపురం ఆన్‌లైన్ ఎకౌంట్ నెంబరుకు పంపి మాకు తెలియపర్చకోరుచున్నాము.

**Online A/c No: 11003309978**

శ్రీరస్తు　　　　శుభమస్తు　　　　అవిఘ్నమస్తు

# శ్రీ కుక్కుటేశ్వరస్వామివారి దేవస్థానం

## పాదగయాక్షేత్రం, పిఠాపురం - 533 450



శ్రీ కుక్కుటేశ్వరస్వామివారు



శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు

# నిత్యాన్నదాన పథకం

పరమ పవిత్రమైన పాదగయా క్షేత్రములో పరమాత్మస్వరూపులైన భక్తులకు నిత్యాన్నదానము చేయవలసినదిగా భక్తులు అనేకమంది కోరుచున్నారు. ముఖ్యముగా దూరప్రాంతముల నుండి వచ్చు భక్తులు భోజన సౌకర్యములేక చాలా ఇబ్బంది పడుచున్నారు. భక్తులకు చేయు అన్నదానము సాక్షాత్తూ పరమాత్మునకు చేయు మహానివేదన వంటిదే. "అన్ని దానముల కన్న అన్నదానము మిన్న" అని శృతిస్మృతులు వచించుచున్నవి

శ్లో॥　　నాన్నోదక సమందానం సర్వాద శ్యాఃపరమంవ్రతమ్।
నాగాయత్ర్యాః పరంమంత్రం నమాతుః పరదైవతమ్॥

గాయత్రీ మంతమును మించిన మంత్రము -ఏకాదశీ వ్రతమును మించిన వ్రతము - తల్లిని మించిన దైవము అన్నోదకములను మించిన దానము లేదని స్మృతులందు చెప్పబడినది.

త్రిమూర్తి స్వరూపులైన దత్తాత్రేయ స్వామి పిఠాపుర క్షేత్రములో భిక్ష చేస్తారని తనకు భిక్షనిచ్చిన వారిని శీఘ్రముగా అనుగ్రహిస్తారని శ్రీ గురు చరిత్రలో ఉన్నది. అదే విధముగా సుమతీదేవిని అనుగ్రహించి ఆమె ఇచ్చిన భిక్షకు సంతసించి ఆమె కోర్కె మేరకు వారి ఇంట జన్మించి శ్రీపాదవల్లభునిగా జగద్విఖ్యాతి గాంచిన

విషయము అందరకూ తెలిసినదే

కేదార కుంభకోణములలో సమానమైన ఈ దివ్యక్షేత్రములో అన్నదానము చేయుట చాలా విశేషము.

కాశీలో చేసిన అన్నదానము కన్న త్రివేణిలో చేసిన అన్నదానము విశేషము. శ్రీశైలములో చేయు అన్నదానము ప్రయాగ కంటే విశేషము. పై క్షేత్రములలో చేయు అన్నదానములకన్న పిఠాపుర క్షేత్రములోచేయుట చాలా గొప్ప విశేషము.

త్రిగయా క్షేత్రములలో మూడవదైన పాదగయా క్షేత్రములో అన్నదానము చేయు వారి పితరులు శాశ్వత బ్రహ్మపదమును పొందుదురు.

భక్తులు పర్వదినములయందు మరియు పుట్టినరోజు - పెళ్ళిరోజు వగైరా శుభ సందర్భములలోనూ తమ పెద్దల జ్ఞాపకార్థము వారి ప్రతాబ్దీక తిథియందు అన్నదానము చేయవచ్చును.

ఒక లక్ష రూపాయలుపైబడి ఇచ్చిన వార్ని మహానిరతాన్న ప్రదాతగానూ, 50 వేల రూపాయల వరకూ ఇచ్చువార్ని విశిష్ట దాతగాను, 25వేల రూపాయల వరకు ఇచ్చువార్ని అన్నదాతగానూ, 10 వేల రూపాయలవరకు ఇచ్చువార్ని దాతగానూ ప్రకటించి వారు కోరిన ప్రకారము వారు ఇచ్చు సొమ్ముపై వచ్చు వడ్డీ మాత్రము ఖర్చుచేసి అన్నదానము చేయదలచియున్నాము. ఈ పథకములో కనీసము రూ.1,500/-లు సమర్పించవచ్చును.

ఆసక్తిగల భక్తులు వివరములకు దేవస్థానము నందు సంప్రదించవచ్చును.

ముఖ్య గమనిక: 10 లక్షల రూపాయల మొత్తమును సమర్పించినవారిని వ్యవస్థాపక నిత్యాన్నదాతగా గుర్తించబడును. ప్రతినిత్యము వారిపేరున అన్నదానము చేయబడును.

ఇట్లు

## కార్యనిర్వహణాధికారి

## శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి దేవస్థానం


పాదగయా క్షేత్రము, పిఠాపురం - 533 450,

ఫోన్: 08869 -252477


విరాళములు పంపదలచిన దాతలు ఈ క్రింది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిఠాపురం ఆన్‌లైన్ ఎకౌంట్ నెంబరుకు పంపి మాకు తెలియపర్చకోరుచున్నాము.

**Online A/c No: 11003309978**